
Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
31-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:12
సంచిక: 356

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

### పోటాపోటీగా ప్రచారం చేస్తున్న ట్రంప్, కమలా

### ప్రవాసభారతీయుల ఓట్లపై ఇరు నేతల గురి

న్యూయార్క్: అమెరికా ఎన్నికలకు మరి కొన్నిరోజుల సమయమేఉండడంతో పోటాపోటీ ప్రచారం సాగుతోంది.

2లో



పాఠకులకు పాత్రికేయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రిపోర్టర్లకు దీపావళి శుభాకాంక్షలు.

**సెలవు**

దీపావళి సందర్భంగా గురువారం మన కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

# మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

## ఇళ్ల కూల్చివేతను తప్పకుండా వ్యతిరేకిస్తాం


- మల్లన్న సాగర్‌ను మించి మూసీకి పరిహారం ఇవ్వాలి
- రేవంత్ పాదయాత్ర చేస్తే మేమూ వస్తాం
- కుర్చీ కాపాడుకునేందుకే రేవంత్ రెడ్డి తంటాలు
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వంద సీట్లు ఖాయం
- కేసులతో బెదిరింపులకు దిగితే భయపడేది లేదు
- మాజీమంత్రిహరీష్ రావు విమర్శలు

సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట కమిషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు.



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట కమిషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు.

మిగతా 2లో



# దేశానికి రోల్‌మోడల్‌గా బిసి కులగణన

## కులగణన హామీని నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్.. సోనియాకు ఇచ్చిన హామీ అమలుచేసే యత్నం

- కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం
- నవంబర్ 2న అన్ని జిల్లాల్లో అభిప్రాయ సేకరణకు సమావేశాలు
- మేధావులు, సామాజికవేత్తల సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయం
- 5 లేదా 6వ తేదీన రాహుల్‌గాంధీని ఆహ్వానించి సభ నిర్వహణకు యోచన
- కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదు.. మెగా హెల్త్ చెకప్ లాంటిది: సీఎం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం చేపట్టబోతున్న బిసి కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిసి కులగణన హామీని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణను ఆదర్శంగా నిలుపుదామని అన్నారు.

మిగతా 2లో



# చంద్రబాబు, కరువు కవల పిల్లలు

- నైరుతి పవనాలు అనుకూలించినా రాయలసీమలో కరువు ఛాయలు
- ఐదు జిల్లాలు, 54 మండలాల్లో కోరలు చాస్తున్న కరువు
- చంద్రబాబుపై ఎంపీ విజయసాయిరెడ్డి ఎద్దేవా

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** చంద్రబాబు, కరువు కవల పిల్లలు అని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చంద్రబాబును ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిన నేపథ్యంలో చంద్రబాబుపై తీవ్ర ఆరోపణలు చేశారు. చంద్రబాబు వస్తే కరువు వస్తుందని అన్నారు. చంద్రబాబు, కరువు కవల పిల్లలు అనేది నానుడి అని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది నైరుతి అనుకూలించినా రాయలసీమలో కరువు నీడలు వెంటాడుతున్నాయని విజయసాయిరెడ్డితెలిపారు. ఐదు జిల్లాలలో 54 మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.

2లో



# అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం

- 25లక్షల దీపాల వెలగింపుతో గిన్నిస్ రికార్డు
- అయోధ్య రామాలయ ప్రతిష్ట తరవాత తొలి ఉత్సవం
- దీపహారతితో ధగధగలాడిన సరయూ తీరం
- దోపోత్సవాన్ని ప్రారంభించిన సిఎం యోగి

అయోధ్య,అక్టోబర్30(ఆర్ఎన్ఎ): రామప్రతిష్ట తరవాత వచ్చిన దీపావళి వెలుగులతో అయోధ్య ధగధగలాడింది. సరయూ తీరం పులకించింది. భక్తజనం పరశించింది. దీపోత్సవంతో అయోధ్య వెలుగులు విరజిమ్మింది.

మిగతా 2లో

# జవాన్లతో కలిసి దీపావళి వేడుకలు

## మోదీ బాటలో పలువురు ప్రముఖులు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సర సరిహద్దు జవాన్లతో కలిసి దీపావళి పండుగ చేసుకోవడం, వారిలో నైతిక స్థైరాన్ని మరింత పెంచుతూ వస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది మోదీ బాటలోనే ఆర్మీ ప్రముఖులంతా దేశంలోని పలు సరిహద్దుల్లో విధి నిర్వహణలో ఉన్న సాహస జవాన్లతో దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

## డీఏ 3.64శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ



# బంగారం ధరల పరుగులు

## దీపావళికి కలసిరాని కాలం

## పెళ్లిళ్ల సీజన్ కోసం వ్యాపారుల చూపు

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ధరల కారణంగా బాగా డబ్బున్న వాళ్లు తప్ప పేద, మధ్యతరగతి ప్రజలకు బంగారం అందుబాటులో ఉండడం లేదు. బాంగారం ఏకంగా 80వేలు దాటడం కలవరపెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ ఆరంభం కావడం, ధనత్రయోదశి పండగలు వచ్చినా బంగారం కొనుగోళ్లు అంతంత మాత్రంగానే సాగాయి. బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. 80వేల మార్కును దాటిన తరవాత కిందికి దిగి రావడం లేదు. రాకుండా వ్యాపారులు కూడా తమవంతు యత్నాలు చేస్తున్నారు. మరోవైపు బంగారం ధర స్థిరంగా ఉన్నప్పటికీ, అటు వెండి ధరలు మాత్రం పెరిగాయి. ఇక కిలో వెండి ధర రూ. లక్షకు చేరుకుంది.

2లో




## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

అటు డొనాల్డ్ ట్రంప్ , ఇటు కమలా హ్యారిస్ ఇద్దరూ పోటాపోటీగా ప్రవాస భారతీయుల్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ప్రవాస భారతీయుల ఓటు ఎటు అన్న చర్చ వస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు అంటే ప్రపంచం మొత్తానికి ఆసక్తి ఉంటుంది. ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి వెళ్లిన జనం అమెరికాలో జీవిస్తూ ఉంటారు. అందుకే అక్కడి ఎన్నికలపై ఎంతో ఉత్సుకత ఉంటుంది. అది రాను రాను పెరుగుతుంది. ఎందుకంటే అక్కడ స్థిరపడిన విదేశీయులు ఓటర్లుగా మారడమే కాదు.. ఇప్పుడు ఆ దేశాన్ని పరిపాలింటే వారిలో భాగం అవుతున్ననారు. ఈ విషయంలో భారతీయులు చాలా ముందు ఉన్నారు. ఒకటి, రెండు తరాలకిందట వెళ్లిన వారు అమెరికా పౌరులుగా మారి నేరుగా పరిపాలన చేయడానికే పోటీ పడుతున్నారు. కమలాహ్యారిస్ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా పోటీ చేస్తూండటం భారతీయ మూలాలున్నవారిని మరింత ఉద్వేగానికి గురి చేస్తోంది. అధ్యక్ష పదవికి పోటీ చేసేలా ఓ భారత మూలాలున్న నేత ఎదిగారంటే ఇక కింది స్థాయిలో వారు ఎంత ప్రభావిత స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. కమలాహారిస్ భారతీయ మూలాలు ఉన్న మహిళ కావడంతో ఆమెవైపు దక్షిణ భారతానికి చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో భారతీయులు ఎక్కువగా ఉండే డాలస్ వంటి ప్రాంతాల్లో తెలుగులో కూడా ప్రచార పోస్టర్లు వెలిశాయి. ప్రధాన పార్టీలు ఎన్నారైలను ఆకట్టుకునేందుకు ఇలా చేశాయి. ఇటీవల మెక్ డొనాల్డ్స్ లో పని చేసి ప్రచారం చేసిన ట్రంప్ ఓ భారతీయ అమెరికన్‌కు ఫ్రెంచ్ ఫైస్ అమ్మిన వీడియోను విస్తృతంగా ప్రచారం అయ్యేలా చేసుకున్నారు. భారత మూలాలున్న ఓటర్లు ఇప్పుడు అమెరికా లో కీలకంగా మారారు. అమెరికాలోని భారతీయుల్లో ఎక్కువ మంది డెమొక్రటిక్ పార్టీ, దాని అనుబంధ సంస్థలలో పని చేస్తున్నారు. ప్యూ సర్వే ప్రకారం 68 శాతం రిజిస్టర్డ్ భారతీయ అమెరికన్ ఓటర్లు డెమొక్రటిక్ పార్టీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుబంధం కొనసాగిస్తున్నారు.

## బంగారం ధరల పరుగులు దీపావళికి కలసిరాని కాలం

పరిశ్రమల యూనిట్లు, నాణెపు తయారీ పరిశ్రమల నుంచి డిమాండ్ పెరగడంతో వెండి ధర పెరిగింది. పుత్తడి ధరలు పెరగడంతో గత సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలు కనీసం 30 నుంచి 50 శాతం తగ్గుతాయని మార్కెట్ వర్గాల అంచనా. అయితే దీపావళి, ధంతేరస్ పర్వదినాల సందర్భంగా కొనుగోళ్లు పుంజుకుంటాయని ఆభరణాల పరిశ్రమ ఆశించింది. రికార్డు స్థాయిలో ఎగిసిన పుత్తడి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టడంతో కస్టమర్ల తాకిడి ఆశాజనకంగా వుంటుందని భావిస్తున్నారు. దేశీయంగా రిటైల్ మార్కెట్లో కూడా బంగారం పెరుగుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో పసిడి లాభాల సిరులు కురిపిస్తుందనే అంచనాల్లో ఉన్నారు. దీపావళి అంటే దివ్వెలు, వెలుగుల సంబరం మాత్రమేకాదు. పసిడి కాంతుల కళకళలు కూడా. దసరా, దీపావళి పండుగ సీజన్ వచ్చిందంటే నగల వ్యాపారులకు బోలెడన్ని ఆశలు. లక్ష్మీదేవిని పూజించడం ఎంత ముఖ్యంగా భావిస్తారో... దీంతో పాటు బంగారం గానీ, ఏదో ఒక కొత్త వస్తువు కొనడం కూడా అంతే ఆనవాయితీ వస్తున్న క్రమంలో వారికి భారీ అంచనాలే ఉన్నాయి. అయితే ఇటీవల రికార్డు స్థాయికి చేరిన పసిడి దరలు దీపావళి నాటికి దిగి వస్తాయా అని కొనుగోలుదారులు ఆశగా ఎదురుచూస్తోంటే.. కొనుగోళ్లతో తమ షాపులు కళకళ లాడతాయా లేదా అని వ్యాపారులు ఆందోళనపడుతున్నారు. కొనుగోలుదారులు దీపావళికి ఎంతో కొంత బంగారాన్ని తమ సొంతం చేసుకోవాలనే ఆలోచనలో ఉంటారు. అయితే ఆకాశాన్నంటిన ధరలు మరింత దిగిరాకపోతాయా అనే మీమాంసలో చాలా మంది కొనుగోలు దారులున్నారు. క్షణక్షణానికి మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పుత్తడి ధర ఏ రోజు ఎంత పెరుగుతుందో.. ఎంత తగ్గుతుందో అంచనా వేయడం ఒకింత కష్టంగా మారింది. ఇదిలా ఉంటే అంతర్జాతీయ పరిస్థితులు, గ్లోబల్‌గా ఆర్థిక వ్యవస్థ మందగమనం, ట్రేడ్‌వార్ తదితర కారణాల రీత్యా మొత్తం వ్యాపారం తక్కువగా ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. తక్కువ నుండి మధ్య స్థాయి వరకు జరిగే కొనుగోళ్లు తీవ్రంగా ప్రభావితమవుతాయని చెప్పారు. ధరలు పెరిగినా రానున్న పెళ్లిళ్ల సీజన్ కూడా తమకు కలిసి వస్తుందని భావిస్తున్నారు.

## మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు. మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలని షరతు విధించారు. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు. మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మంచిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారని అన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిద్రండులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా మాట్లాడుతూ పోతే.. గ్రూప్-1 పరీక్ష రాసేవాళ్లు ఏమైపోవాలని అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

హైదరాబాద్,అక్టోబర్30(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి సందర్భంగా తీపికబురు చెప్పింది. డీఏ 3.64శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2022 జూలై ఒకటో తేదీ నుంచి వర్తించనున్నది. డిసెంబర్ ఒకటిన చెల్లించే నవంబర్ జీతంతో కలిపిన పెరిగిన డీఏ ప్రభుత్వం చెల్లించనున్నది. 2022 జులై ఒకటి నుంచి ఈ నెల వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10శాతం ప్రాన్ ఖాతాకు జమవుతాయి. సీపీఎస్ ఉద్యోగులకు మిగతా 90శాతం 17 వాయిదాల్లో చెల్లించనున్నారు. సీపీఎస్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 వాయిదాల్లో చెల్లించినట్లు ప్రభుత్వ పేర్కొన్నది. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగులకు సైతం 17 వాయిదాల్లో చెల్లించనున్నది. రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలను జనవరి నుంచి 17 వాయిదాల్లో జమ చేయనున్నది. నవంబరు జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై ఒకటి నుంచి 2024 అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నారు.2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు.

# అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం



(మొదటి పేజీ తరువాయి)

దీపావళి సందర్భంగా అయోధ్యలోని సరయూ నది తీరాన దీపోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. లక్షల ప్రమిదలతో సరయూ తీరం దేదీప్యమానంగా వెలిగిపోయింది. రామమందిరం ప్రారంభమైన తర్వాత తొలిసారి వేడుకలు కావడంతో నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. గిన్నిస్ రికార్డుల్లోకెక్కేలా ఉత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఇందుకు సంబంధించి 55 ఘాట్‌లలో ఏర్పాటు చేసిన ప్రమిదలను ప్రత్యేక డ్రోన్లతో గిన్నిస్ ప్రతినిధులు లెక్కించారు. 25 లక్షల దీపాలను వెలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు.. దాదాపు 28 లక్షల ప్రమిదలను ముందస్తుగానే ఆర్డర్ చేశారు.రామమందిరంతోపాటు పరిసర ప్రాంతాలను దీపాలతో అలంకరించారు. దీపోత్సవ కార్యక్రమంలో 30వేల మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఓ ఘాట్ వద్ద 80వేల దీపాలతో స్వస్తిక్ ఆకారంలో దీపాలను వెలిగించారు.పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవు నెయ్యితో లక్షన్నర దీపాలను వెలిగించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేసి.. హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మయన్మార్, నేపాల్, థాయిలాండ్, మలేసియా, కంబోడియా, ఇండోనేసియాకు చెందిన కళాకారులతో వేదిక వద్ద ప్రదర్శన నిర్వహించారు.ఘాట్‌ల వద్ద దాదాపు 5 నుంచి 6వేల మంది అతిథుల కోసం ఏర్పాట్లు చేశారు. లైవ్ కవరేజీ కోసం పెద్ద తెరలు ఏర్పాటు చేశారు. నగరం మొత్తం దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.మొత్తంగా బాలరాముడు కొలువైన అయోధ్యలో దీపావళి సంబరాలు కన్నులపండువగా మొదలయ్యాయి. సరయూ నదీ తీరంలో ఎనిమిదేళ్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'దీపోత్సవం' ఈసారి మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత జరిగిన తొలి దీపోత్సవం ఇదే కావడంతో అయోధ్య నగరం దీపకాంతులతో మెరిసిపోయింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'దీపోత్సవ్'ను ప్రారంభించగా, భక్తులు ఏకకాలంలో 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. సరయూ నది ఘాట్‌లో 1,100 మంది హారతులు ఇవ్వడం ద్వారా మరో సరికొత్త రికార్డు కూడా సిద్ధమైంది. అయోధ్య పురవీధుల్లో లక్షలాది జనవాహిన మధ్య రామలక్షణ వేషధారులు రథంపై ఊరేగగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా రథం లాగి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. లేజర్ షోలు, డ్రోన్ షోలు, రామాయణ ఘట్టాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అయోధ్య మారుమోగింది. రామాలయ నిర్మాణం తర్వాత జరిగిన తొలి దీపోత్సవ్‌ను యోగి ఆదిత్యనాథ్ ప్రారంభిస్తూ, ఈనాటి దీపోత్సవ్ మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మనమంతా జరుపుకుంటున్న 8వ దీపోత్సవమని చెప్పారు. ఎనిమిదేళ్ల క్రితం తొలి దీపోత్సవ్ జరుపుతున్నప్పుడు... యోగీజీ రామమందిరం నిర్మించడని ప్రతి ఒక్కరూ అడిగేవారని, రాముడు త్వరలోనే మనందరికీ ఆశీర్వదిస్తాడని ఆరోజు చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. రామాలయ నిర్మాణం కలసాకారమైనందుకు ప్రధాని మోదీకి మనమంతా కృతజ్ఞతలు చెప్పుకోవాలని అన్నారు. యావద్దేశం కోవిడ్ మహమ్మారితో పోరాడుతున్న సమయంలో ప్రధాని అయోధ్యకు వచ్చిన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. ఈరోజు అయోధ్య వెలిగిపోతోందని, ఇవాళ వెలుగుతున్నవి కేవలం దివ్వెలు కావని, సనాతన ధర్మ విశ్వాసని చెప్పారు. ఈరోజు మన కాశీ వెలిగిపోతోంది. భవ్య కాశీని ఈరోజు యావత్ ప్రపంచం చూస్తోందని గర్వంగా చెప్పారు.

# దేశానికి రోల్‌మోడల్‌గా బిసి కులగణన



రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. పక్రియపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్‌గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా పక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్దానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. నవంబర్ 6 నుంచి తెలంగాణలో కులగణన పక్రియను ప్రారంభించ నున్నారు. దేశంలో తొలిసారిగా ఇక్కడ కులగణన చేపట్టనున్నారు. నవంబర్ 6న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. ఈమేరకు గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలో దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రులు తెలిపారు. త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశమంతా తెలంగాణను అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. కులగణన సర్వేను కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న విషయంగా తీసుకుందన్నారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు మెగా హెల్త్ చెకప్ లాంటిదన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ అన్ని పరిస్థితులు చూశారు... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేయాలని నిర్ణయించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ 2న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలోపు సమగ్ర కులగణన సర్వేను హైకోర్టుకు అందిస్తామన్నారు. రాహుల్ ఇచ్చిన మాటను నెరవేర్చబోతున్నామన్నారు. రాహుల్ ప్రధాని కావడానికి తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేస్తామన్నారు.

## చంద్రబాబు, కరువు కవల పిల్లలు

ఈ ఏడాది కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, కొన్ని ప్రాంతాల్లో అనావృష్టి ఉందని అన్నారు. వైసీపీ హయాంలో రైతులపై పైసా భారం పడకుండా ఐదేళ్లపాటు ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తే టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని పక్కన పెట్టి రైతుల ఉసురు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్ 2024కి సంబంధించి ఏపీ ప్రభుత్వం కరువు మండలాల జాబితాను మంగళవారం ప్రకటించింది. ఐదు జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా 54 మండలాలు కరువు ప్రభావితానికి గురయ్యాయని తెలిపింది. ఈ మేరకు ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. కర్నూలు, అనంతపురం శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఉన్న ఈ 54 మండలాల్లో వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదు కావడంతో ఈ దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఏపీ ప్రభుత్వం ఆ జీవోలో తెలిపింది. వీటిలోని 27 మండలాల్లో తీవ్రమైన దుర్భిక్షం ఉంటే.. మరో 27 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయని పేర్కొంది. కలెక్టర్లు ఆయా జిల్లా గెజిట్‌లలో కరువు మండలాలను నోటిఫై చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

## జవాన్లతో కలిసి దీపావళి వేడుకలు

డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఈసారి పోర్ట్ బ్లెయిర్‌లో అండమాన్ నికోబార్ కమాండ్ దళాలతో కలిసి దీపావళి వేడుకలు జరపుకోనున్నారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అరుణాచల్ ప్రదేశ్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి వెళ్లారు. అక్కడే వీరు సరిహద్దు బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. నేవీ చీఫ్ అడ్మిర్ ద్వినేష్ త్రివేది గుజరాత్‌లోని పోర్‌బందర్ చేరుకున్నారు. అక్కడి నేవీ సిబ్బందితో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. పాకిస్థాన్ వైపు నుంచి నిషేధిత స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోధించేందుకు ఈ పోర్ట్ చాలా కీలకంగా ఉంది. భారత వాయిసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈసారి జమ్మూకశ్మీర్ సెక్టార్‌లో బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి దీపావళి పండుగను సరిహద్దుల్లోని ఫ్రంట్ పోస్ట్ బలగాలతో జరుపుకోవడం ప్రధాని పదేళ్లుగా కొనసాగిస్తుండగా, దసరా పర్వదినాన ఆయుధ పూజ నిర్వహించడాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. 2019లో రక్షణ శాఖ మంత్రి ఈ ఆయుధ పూజ ప్రారంభించారు. ఆ సమయంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో తొలి రాఫెల్‌ను ప్రవేశపెట్టేందుకు రాజ్‌నాథ్ ఫ్రాన్స్ వెళ్లివచ్చారు.



## బెయిల్ రద్దుపై కుట్ర శతాబ్దపు జోక్ : వైఎస్ షర్మిల



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దుకు కుట్ర జరుగుతుందని పేర్కొనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని వైఎస్ షర్మిల అన్నారు. కుటుంబంలో ఆస్తుల పంపకంలో జరుగుతున్న వివాదంపై మరోసారి ఆమె స్పందించారు. వందశాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూ పై వైఎస్ జగన్ సంతకం చేశారు. బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా? అంటూ ఎద్దేవా చేశారు. 2021లో క్లాసిక్ రియాలిటీ, సండూర్, సరస్వతి షేర్లను ఎలా అమ్మారు? విజయమ్మకు రూ. 42 కోట్లకు షేర్లు ఎలా అమ్మారు? షేర్లు అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని మీకు తెలుసు కాబట్టే షేర్లను విక్రయించి, సంతకాలు చేశారని ఆరోపించారు. షేర్లు విక్రయించి ఇప్పుడేమో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ బెయిల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు తెలుసని అన్నారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదని, రూ. 32 కోట్లు విలువైన కంపెనీ స్థిరాస్తి అని పేర్కొన్నారు. షేర్ల బదలాంపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు తనకు లేవని వెల్లడించారు. స్టేటస్‌కో ఉన్నది షేర్లపై కాదని తెలిపారు. గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. అటాచ్ చేసిన వాటి షేర్లు, స్టాక్‌మార్కెట్‌లో ట్రేడింగ్, బదిలీలు మాత్రం ఆపలేదని అన్నారు. ఈడీ అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదనడం హాస్యాస్పదమని షర్మిల తెలిపారు.

# పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

### కేంద్రం నిధులు ఇచ్చినా దారి మళ్లించిన రేవంత్
### రు.1200కోట్లు విడుదల చేస్తే..కేవలం 200 కోట్లు ఖర్చు
### సర్కార్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి రఘునందన్ రావు



హైదరాబాద్,అక్టోబర్30(ఆర్ఎన్ఎ): గ్రామాల అభివృద్ధిని కాంక్షించి కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించడం సరికాదన్నారు.పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో పంచాయతీ సెక్రటరీలు కూడా సొంత డబ్బుతో పనులు చేయించారన్నారు.రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని రఘునందన్ రావు అన్నారు. ఆరునెలల క్రితం కేంద్రం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెకమండేషన్ మేరకు రూ.500 కోట్లు విడుదల చేసిందని.. నేషనల్ హెల్త్ మిషన్ కోసం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని చెప్పిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసినా తెలంగాణ సర్కార్ వాటిని దారి మళ్లించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కావాలి కానీ కేంద్రం పేరు చెప్పేందుకు మనసు రాదంటూ మండిపడ్డారు. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామని చెప్పిందని.. వాటిని కట్టేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. ఆ నిధులను కూడా అర్బన్ మిషన్ కింద సేకరిస్తోందన్నారు. వాటిని ఎవరు పంచాలనేది దానిపై కొట్లాట మొదలైందన్నారు. కలెక్టర్‌లతో కాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా ఆ నిధులు అందజేస్తామని చెబుతున్నారన్నారు. మునిసిపాలిటీలలో 250 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం తాగునీటి కోసం విడుదల చేసిందన్నారు. మా పైసలు తీసుకుని మా భాగస్వామ్యం లేకుండా ఇళ్లను పంచిపెడితే కచ్చితంగా అడ్డుకుంటాం. ఇందిరమ్మ కమిటీలు చెల్లుబాటు కావు. ప్రతి స్కీంకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు పెట్టే భావదారిద్ర్యం ఉంది. మూసీ శుద్ధి, సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు . అభివృద్ధి పేరుతో కార్పోరేట్ కంపెనీలకు పనులు అప్పజెబితే మాత్రం వ్యతిరేకిస్తాం. మూసీకి కొండ పోచమ్మ సాగర్ నుంచి నీరు తెస్తే 1500 కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. మల్లన్న సాగర్ నుంచి నీరు తెస్తే 7వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. పేదోళ్లు కట్టిన ఇంటి వద్ద 50 మీటర్ల దూరం అభివృద్ధి చేస్తాం అంటున్నారు. మూసీ అభివృద్ధిలో క్విడ్ ప్రోక్రో ఉన్నట్లు అనుమానం ఉంది. ప్రజలు బీఆర్ఎస్‌కు సీఆర్ఎస్ ఇచ్చారు.. వారిని ఫాం హౌస్‌లకు పరిమితం చేశారు. పేదోళ్లకు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఇస్తుంది. కుక్కతోక పటాకులు పేలుస్తారా .. సుతీల్ బాంబు పేలుస్తారా చూడాలి. అదిపేలుస్తాం ఇది పేలుస్తాం అని బ్రేకింగ్ ప్లేట్ల కోసం మాట్లాడకుండా అవినీతిపరులను అరెస్టు చేస్తే మేం స్వాగతిస్తాం అని ఎంపీ రఘునందర్ రావు వెల్లడించారు.



## మీడియా అకాడమీ చైర్మన్‌తో సమాచార శాఖ కమిషనర్ భేటీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.హరీష్ బుధవారం మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి÷–తో భేటీ అయ్యారు. బి.ఆర్.కె భవన్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా కొత్త కమిషనర్ కు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై వారు చర్చించారు.

## ప్రజలకు కెసిఆర్ దీపావళి శుభాకాంక్షలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు. దీపావళి పర్వదినానికి హిందూ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. మనం పయనించే ప్రగతిపథంలో అడుగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని సీఎం కేసీఆర్ప్రజలకు ఉద్బోధించారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలని, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరిసంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

## కేసులకు భయపడకండి

### పార్టీ అండగా ఉంటుందన్న కెటిఆర్

**మహబూబ్‌నగర్,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజల తరఫున నిరంతరం పోరాడాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడని బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం కన్వీనర్ వరదా భాస్కర్ ముదిరాజ్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వన్ టౌన్ సీఐ చితకబాదారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భాస్కర్‌కు ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. అంతకు ముందు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయ గౌడ్ ప్లలె రవికుమార్ తదితరులు పోలీస్ స్టేషన్‌లో బైఠాయించి నిరసన తెలిపారు. సీఐ క్షమాపణ చెప్పడంతో నిరసన విరమించారు. అనంతరం జైల్లో ఉన్న బీఆర్ఎస్ నేత శ్రీకాంత్ గౌడ్‌ను కలిసి పరామర్శించారు.

## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

### పోలీసుల ఎదుట విచారణకు పాకాల హాజరు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జన్వాడ ఫామ్‌హౌస్ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. దాడి జరిగిన సమయంలో అదృశ్యమైన పాకాల బుధవారం పోలీసుల ఎదుట ప్రత్యక్షం అయ్యారు. అలాగే హైకోర్టులో ముందస్తు బెయిల్ కూడా దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. ఇటీవల రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఇటీవల సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహిం చారు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగానే రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు.

## తెలంగాణ సచివాలయం సెక్యూరిటీలో మార్పు

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సిఎం రేవంత్ భద్రత విషయంలో మార్పులు చేసిన పోలీస్ శాఖ సచివాలయం విషయంలోనూ మార్పులను చేపట్టింది. తెలంగాణ సచివాలయం వద్ద బందోబస్తు నిర్వహించే సెక్యూరిటీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీ ఎస్పీఎఫ్‌కు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏక పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీని ఇప్పటికే మార్చేసింది. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత కల్పిస్తున్నది.

## విద్యుత్ చార్జీలు పెంచకుండా అడ్డుకున్నాం

### రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ సంబురాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కరెంట్ చార్జీలను పెంచాలన్న ప్రభుత్వ ప్రయత్నానికి చెక్ పెట్టించ గలిగామని బీఆర్ఎస్ చెబుతోంది. ఇఆర్సిని కలి వాదనలు సక్రమంగా వినిపించడం వల్లనే పెంపు సాధ్యం కాలేదని అంటున్నారు. సామాన్యుడిపై విద్యుత్ భారం పడకుండా ఎలక్ట్రిసిటీ రెగ్యులటరీ కమిషన్ ముందు తమ వాదనలు బలంగా వినిపించి పేద ప్రజలపై భారం పడకుండా చూడడంలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన గొప్ప విజయం సాధించిందని అంటున్నారు. విద్యుత్ బిల్లుల తగ్గింపుపై విజయం సాధించిన సందర్భంగా పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్లను త్వరగా తేల్చితే స్థానిక ఎన్నికల్లో లబ్ది ఉంటుందని పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పుడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరపున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు.

## ప్రాణాంతక మయోనైజ్‌పై నిషేధం

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రాణాలను హరిస్తున్న మయోనైజ్‌పై నిషేధం విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆహార ప్రియులు ఎంతో ఇష్టంగా తినే మయోనైజ్ ప్రాణాంతకంగా మారడంతో దీనిపై నిషేధం విధించాలని నిర్ణయించింది. కల్తీ ఆహారం తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాలవుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో సమీక్ష అనంతరం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ తనిఖీలు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. రాష్ట్రంలో కొత్తగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. మయోనైజ్‌ను ఎక్కువగా.. మండి బిర్యానీ, కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండ్‌విచ్‌లు, ఇతరత్రా ఆహార పదార్థాల్లో చట్నీలా వేసుకుని తింటారు. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలతో బల్దియా ఆహార కల్తీ నియంత్రణ విభాగం అప్రమత్తమైంది. ఎన్నిసార్లు చెప్పినా హోటళ్లు తీరు మార్చుకోవట్లేదంటూ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ పదార్థాన్ని నిషేధించేందుకు అనుమతి కోరింది. బంజారాహిల్స్‌లోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరిశంకర్‌కాలనీలలో గత శుక్రవారం సంత జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన 'దిల్లీ హాట్ మోమోస్' దుకాణంలో విక్రయించిన మాంసాహార మోమోస్, వాటితోపాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీని బస్తీకి చెందిన రేష్మబేగం, ఆమె పిల్లలు రుమ్నా, రఫియా తిన్నారు. అదేరోజు రాత్రి ముగ్గురికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి. పిల్లలిద్దరినీ ఆసుపత్రిలో చేర్చగా తల్లి ఇంట్లోనే ఉంది. ఆదివారం రేష్మబేగం (31) పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలిస్తుండగా మధ్యలోనే మరణించింది. అల్వాల్‌లోని గ్రిల్ హౌజ్ హోటల్‌లో నాసిరకం మయోనైజ్‌ను తిన్న కొందరు యువకులు ఇటీవల ఆసుపత్రిపాలయ్యారు. వారం కిందట ఐదుగురు వాంతులు, విరేచనాలతో స్థానిక ఆసుపత్రిలో చేరడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది జనవరి 10న కూడా ఇలాంటి ఘటనే జరిగింది. అదే హోటల్‌లో షవర్మ తిన్న 20 మందికిపైగా యువకులు 3, 4 రోజులయ్యాక ఆసుపత్రుల్లో చేరాల్సి వచ్చింది. కొంతమందికి రక్త పరీక్షలు చేయగా.. హానికర సాల్మనెల్లా బాక్టీరియా ఉన్నట్లు వైద్యులు తేల్చారు. ఆ హోటల్‌లోని షవర్మ బాగోలేదని బల్దియాకు ఫిర్యాదులు అందాయి.

## యూ ట్యూబర్ హర్షసాయికి ఊరట

### ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తనపై పెట్టిన కేసు చెల్లదని హర్ష సాయి హైకోర్టును ఆశ్రయించగా, ఈ కేసుపై విచారించిన న్యాయస్థానం బుధవారం అతడికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.హర్షసాయిపై సెప్టెంబర్ 24న నార్సింగి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పెళ్లి పేరుతో అత్యాచారం చేశాడంటూ హర్షసాయిపై ఓ యువతి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నార్సింగి పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. హర్ష, అతడి తండ్రి రాధాకృష్ణ తన వద్ద నుంచి రూ. 2 కోట్లు తీసుకున్నారని ఫిర్యాదులో యువతి పేర్కొంది. హర్షసాయితో పాటు అతని తండ్రి రాధాకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు. ఃాధిత యువతి హర్ష సాయితో కలిసి ఓ సినిమా కూడా నిర్మించినట్లు సమాచారం. ఆమెకు సొంత ప్రొడక్షన్ కూడా ఉంది. శ్రీ పిక్చర్స్ బ్యానర్‌లో హర్షసాయి హీరోగా మెగా అనే మూవీని ఆమె నిర్మించారట. బాధిత యువతి.. బిగ్ బాస్ ఓటీటీ కంటెస్టెంట్‌గా చేశారు. లైంగిక వేధింపుల కేసు నమోదు అయినప్పటి నుండి హర్ష సాయి ఎక్కడా కనిపించలేదు. తనపై నమోదైన కేసుపై న్యాయపర పోరాటానికి సిద్ధమని ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ షేర్ చేశాడు. హర్ష సాయిను పోలీసులు అదుపులోకి తీసుకునే ముందు నుంచే తన లాయర్ ద్వారా ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టాడు. కానీ చాలాసార్లు బెయిల్ రిజెక్ట్ అయ్యింది. బాధితురాలు కొన్నాళ్లకు హర్ష సాయి తండ్రిపైన కూడా కేసు పెట్టింది. ఇద్దరూ బెయిల్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేయగా తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

# ఎడిటోరియల్

4

గురువారం

31-10-2024

## ఎడిటోరియల్



నరకాసురుడు మంచి వంశం నుంచి వచ్చినవాడే. అతను విష్ణుమూర్తి కుమారుడని పురాణ గాథలు చెబుతున్నాయి. నరకాసురుడిలో కొన్ని చెడు ధోరణులు ఏర్పడ్డాయి. అతనికి మురాసురుడు అనే మిత్రుడున్నాడు. మురాసురుణ్ణి నరకుడు సేనానిగా చేసుకున్నాడు. వారిద్దరూ కలిసి ఎన్నో యుద్ధాలు చేశారు. వేలాది మందిని చంపారు. వారిద్దరినీ ఒకేసారి చంపడం కష్టం. కాబట్టి కృష్ణుడు మొదట మురాసురుణ్ణి చంపాడు. కృష్ణుడికి 'మురారి' అనే పేరు రావడానికి కారణం ఇదే! మురాసురుడికి మాయలు తెలుసు. వాటి వల్ల అతని ముందు యుద్ధంలో ఎవరూ నిలబడలేకపోయేవారు. మురాసురుడి వధ తరువాత నరకాసుర వధ తేలికయింది. నరకాసురుణ్ణి విడిచిపెట్టినా అతను పద్ధతుల్ని మార్చుకోడని కృష్ణుడికి తెలుసు. యుద్ధంలో నరకుణ్ణి మృత్యు ముఖానికి తీసుకువచ్చేసరికి, అతనికి జ్ఞానోదయం అయింది. అనవసరంగా చాలా చెడును మూట కట్టుకున్నానని అతను గ్రహించాడు. నువ్వు నన్ను చంపడం లేదు. నాలోని చెడును తొలగిస్తున్నావు. నాకు మంచే చేస్తున్నావు. ఈ విషయం అందరికీ తెలియాలి. నేను పోగు చేసుకున్న దోషాలు నాశనం అవుతున్న ఈ రోజును అందరూ పండుగ చేసుకోవాలి. ఈ రోజు నాకు ఒక కొత్త వెలుగును ఇచ్చింది. ఆ వెలుగు ప్రతి ఒక్కరూ పొందాలి అని కృష్ణుణ్ణి నరకాసురుడు కోరాడు. ఆ విధంగా ఆ రోజు దీపావళి పండుగ అయింది. ఈ రోజు దేశమంతా వెలుగులతో నిండిపోవాలి. ఆ వెలుగు మనలోని మలినాలను కాల్చెయ్యాలి. దానికోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. నేను నిన్ను చంపబోతు న్నాను అని నరకుడికి కృష్ణుడు చెప్పాడు. మనకు అలా చెప్పేవారు ఎవరూ ఉండరు. మనకు తెలియ కుండానే అది జరిగిపోవచ్చు. మృత్యువు మనల్ని ఎప్పుడు తీసుకుపోతుందో మనకు చెప్పదు. అది మనిషి రూపంలో రావచ్చు.

## మనలోని చెడును నరకాలి

మరణానికి కారణం బ్యాక్టీరియా, వైరస్ లేదా మనలోని జీవకణాలూ కావచ్చు. అప్పటి వరకూ ఎదురు చూడకుండా ఆత్మావలోకనం చేసుకోవాలి. మనలో విషం పోగు చేసుకుంటున్నామా లేదా దివ్యత్వాన్ని వికసింప జేసుకుంటున్నామా అనేది ఆలోచించాలి. ఎంపిక మన చేతిలోనే ఉంది. ప్రతి ఒక్కరికీ వారి జీవితాన్ని కొనసాగించడానికి కొన్ని ఎంపికలు ఉంటాయి. జీవితంలో ఎదురుదెబ్బలు తగిలే వరకూ ఎదురుచూడకుండా, అలాంటి పరిస్థితి రాకుండా మనల్ని మనం మలచుకోవడం సరైన ఎంపిక. కృష్ణుడు తనను తాను ఆ విధంగా మలచు కున్నాడు. కృష్ణుడి చేతిలో దెబ్బతినే పరిస్థితికి దారితీసే మార్గాలను నరకాసురుడు ఎంచుకున్నాడు. వారిలో ఒకరిని దేవుడిగా పూజిస్తాం. మరొకరిని రాక్షసుడిగా అసహ్యించుకుంటాం. అందుకే, సరైన మార్గంలో జీవితాన్ని మలచుకోవాలి. లేదంటే జీవితం తనదైన పద్ధతుల్లో మనల్ని మలుస్తుంది. ఈ వాస్తవాన్ని దీపావళి గుర్తు చేస్తుంది. మంచి పుట్టుక కలిగి ఉండి కూడా నరకుడు చెడ్డకు ప్రతినిధిగా మారాడు. మరణించే సమయంలో తన స్థితిని అతను గుర్తించాడు. అది ముందే గుర్తించేవారు మరింత ఉన్నతంగా జీవితాలను మలచుకోగలరు. నిర్దిష్టమైన రీతిలో తనను తాను మలచుకోవడానికి మనిషి ఎంతో శ్రమపడాలి. చాలామంది తమకు నిర్బంధాలైపోయిన విషయాలను జీవితపు చివరి క్షణాల వరకూ గ్రహించరు. ముందే వాటి గురించి తెలుసుకోగలిగితే జీవితాలను మెరుగుపరుచుకోవచ్చు. దానికోసం మనలో చైతన్యాన్ని వెలిగించుకోవాలి. ఈ పండుగ సందర్భంగా కాల్చి బూడిద చేయాల్సింది టపాకాయలను కాదు... మనలోని దోషాలనూ, లోపాలనూ! దీపావళి అందించే సందేశం ఇదే!

## ధరలతో కళతప్పుతున పండగలు

**బాణా సంచా ధరల మోత**

ధరల నేపథ్యంలో పండగలకు కళ తప్పింది. అన్ని పండగల్లాగే దీపావళి కూడా ఇంటికే పరిమితం కానుంది. బాణాసంచా కాల్చితేనే దీపావళి కాదు. అయితే దీపవాళి ప్రత్యేకతే వేరు. అయితే బాణాసంచా ధరలు కూడా విపరీతంగగా పెరిగాయి. దీపాలతో ఇల్లంతా వెలగించి కొత్త కాంతులను ఆహ్వానించడం ద్వారా పండగ జరుపుకోవాలి. అలాగే ధరలు దాడి చేస్తున్న వేళ కలసి పండగ జరుపుకోవాలని, బాణాసంచా కాల్చాలన్న ఆలోచన నుంచి బయటకు రావాలి. దీపావళి రోజు దీపాలు వెలిగించి, లక్ష్మీపూజలతో, ఇంటి పిండి వంటలకే ప్రాధాన్యం ఇస్తూ పండగ జరుపుకోవడం ఉత్తమం. ఏటా దీపావళి పర్వదినాన్ని పిల్లాపెద్దలు కసలి ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై మంచి గెలుపునకు చిహ్నంగా దీపాల పండుగను జరుపుకొంటారు. దీపాల పండుగ వేడుకలకు ప్రజలు ముందుగానే దీపాలు వెలిగించేందుకు సిద్ధం కావడం ఈ యేడాది విశేషంగా చెప్పుకోవాలి. తగంలో ఎప్పుడూ లేనంతగా ఇప్పుడు ప్రజలు దీపాలను వెలిగించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు మహిళలు ప్రమిదలను కొనుగోలు చేస్తున్నారు. ధరలు పెరిగిన నేపథ్యంలో పరిమిత ఖర్చుతోనే ప్రజలు గ్రీన్ దీపావళి జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు.

# దీపాల వెలుగుల పరమార్థమే దీపావళి

దీపావళి అంటే దీపముల వరుస. చీకటి నుంచి వెలుగులోకి రావడం అనేది అంతరార్థం. మనచుట్టూ ఆవరించిన అంధకారం దీపం వెలిగించగానే మాయమైనట్లు అనేక జన్మలలో చేసిన పాపాలు భగవంతుని కరుణాకటాక్షాలతో దూరం అవ్వడమే దీపావళి. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాస ప్రారంభంలో దేవీ నవరాత్రులు, నరక చతుర్దశి, దీపావళి పండుగలు రావడం విశేషం. త్రయోదశి రోజు రాత్రి అపమృత్యు నివారణ కోసం దీపాలు వెలిగించి ఇంటిముందు ఉంచాలి. నరక చతుర్దశి రోజున అభ్యంగన స్నానం చేయాలి. అమావాస్య కనుక ప్రపంచమంతా చీకట్లు ఆవరించి ఉంటాయి. ఈ చీకట్లను పాదోలేందుకు దీపాలు వెలిగించాలన్న ఆలోచనతోనే దీపావళి జరుపుతారు. దీపాల వెలుగుల కారణంగా చీడపీడలు, పురుగూ పుట్రా, అడవి జంతువుల భయం ఉండదన్న భావన కూడా ఉంది. నరకాసురుడు మరణించిన రోజుగా నరకచతుర్దశినీ, దీపావళినీ వేడుక చేసుకుంటాం. ఈ పండుగ నుంచి మనం గ్రహించాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ పండుగను నరకాసుర వధకు సంకేతంగా కాదు, మన లోపల ఉన్న దోషాలను తొలగించుకోవడానికి ఒక



సంకల్పంగా జరుపుకోవాలి. అప్పుడే అది నిజమైన దీపావళి అవుతుంది. లేకపోతే డబ్బు ఖర్చు, నూనె ఖర్చు, టపాకాయల ఖర్చు తప్ప ప్రయోజనం ఉండదు. నరకం వలన భయం లేకుండా నరక చతుర్దశి నాడు స్నానం చెయ్యాలని నరక చతుర్దశి గురించి యమధర్మరాజుని ఉద్దేశించి చెప్పినట్లు భవిష్య పురాణం చెబుతోంది. శ్రీరాముడు ఆశ్వయుజ మాసంలో విజయదశమి రోజున శమీ వృక్షాన్ని పూజించి అయోధ్యకు వచ్చి పట్టాభిషిక్తుడయ్యాడు. మహావిష్ణువు వామనావతారం ఎత్తి బలిచక్రవర్తిని పాతాళ లోకానికి పంపించాడు. అయినప్పటికీ బలి శ్రీహరినే ధ్యానిం చాడు. దానికి సంతోషించిన శ్రీహరి 'నీవు దీపావళి రోజున పాతాళ లోకం నుంచి భూలోకానికి వచ్చి ఈ ఒక్కరోజు పరిపాలన చెయ్యి' అన్నాడు. ఆ రోజు వెలిగించే దీపాలకే బలిదీపం అని పేరు. వరాహావతారం లో విష్ణుమూర్తికి, భూదేవికి జన్మించినవాడే నరకాసురుడు. బ్రహ్మ వల్ల వరాలు పొంది దేవతల్ని బాధ పెట్టాడు. దేవతలందరూ దేవేంద్రుని వద్దకు వెళ్లి తమ బాధ చెప్పుకోగా దేవేంద్రుడు దేవతలందరితో కలిసి విష్ణు మూర్తి వద్దకు వెళ్లి ప్రార్థించగా శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకుడిని వధించారు. భూదేవి కూడా నరకుడి మరణానికి బాధపడలేదు. ఆమె అతనొక్కడికే తల్లి కాదు, భూమి మీద జీవించే ప్రతివారికి తల్లే కదా. పుత్ర శోకాన్ని మరచి నరకుని పేరు మీద పండుగగా ప్రజలు జరుపుకోవాలని శ్రీమహావిష్ణువుని ప్రార్థించింది. అదే నరక చతుర్దశి. ఆ తర్వాత రోజే ఆనందోత్సాహాలతో జరుపుకునే దీపావళి పండుగ. ప్రతి ఇంటా దీపాల వెలుగులు నింపే పండుగ దీపావళి. చీకటిపై వెలుగు, చెడుపైన మంచి, అజ్ఞానం మీద జ్ఞానం సాధించిన గెలుపునకు ప్రతీక ఈ పండుగ. దీపావళి పండుగ అంటే ప్రముఖంగా గుర్తొచ్చేవి పట్టుబట్టలు, పిండివంటలు, బాణాసంచా, దీపాల కాంతులు. దేశ ప్రజలు తమదైన శైలిలో పండుగను ఒక్కో చోట ఒక్కో విధంగా చేసుకుంటారు. ఉత్తర, దక్షిణ భారత ప్రజలు తమదైన సంప్రదాయాలతో, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకుంటారు. అయితే ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో పండుగ జరుపుకునే పద్ధతులలే కాదు అందుకు గల కారణాలు కూడా వేరు. పండుగ ఎందుకు జరుపుకుంటున్నారనే దానిపై ఒక్కో ప్రాంతంలో ఒక్కో కథ ప్రచారంలో ఉంది. శ్రీ మహావిష్ణువు వరాహ అవతారంలో ఉండగా వరాహస్వామి, భూదేవిలకు అసుర సంధ్యా సమయంలో నరకుడు జన్మిస్తాడు. తపస్సుతో శివుడి చేత వరం పొంది దేవమానవులను చిత్రహింసలకు గురి చేస్తుంటాడు. నరకాసురుడు తల్లి చేతుల్లోనే చంప బడాలనే వరం పొందిన కారణంగా ఎదురులేని వాడై లోకాలను ముప్పతిప్పలు పెడుతుంటాడు. దీంతో భయాందోళనకు

గురైన దేవతలు శ్రీ మహావిష్ణువుని శరణువేడుతారు. వారికి అభయమిచ్చిన విష్ణువు భూదేవీ సమేతంగా శ్రీ కృష్ణ సత్యభామలుగా భూలోకంలో జన్మిస్తారు. నరకుని దురాగతాలు పెచ్చుమీరిన అనంతరం శ్రీకృష్ణుడు నరకుడిపై యుద్ధం ప్రకటిస్తాడు. భార్య సత్యభామను వెంటతీసుకెళతాడు. అక్కడి ఇరు వర్గాలకు భీకర యుద్ధం జరుగుతుంది. చివరకు నరకుడి వరం కారణంగా తల్లి అయిన సత్యభామ చేతిలోనే మరణిస్తాడు. దీంతో అతడి చెరలో ఉన్న దేవమానవులకు విముక్తి దొరకుతుంది. నరకాసురుడు మరణించాడన్న ఆనందంలో ప్రజలు దీపాలు వెలిగించి, బాణాసంచా పేల్చి పండుగ చేసుకున్నారు. శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారమైన రామచంద్రుడు.. సీతను అపహరించిన రావణుడితో భీకర యుద్ధం చేస్తాడు. ఈ యుద్ధంలో రావణుడు మరణిస్తాడు. అప్పటికే రాముడి 14 ఏళ్ల వనవాసం ముగుస్తుంది. దీంతో రాముడు.. సీత,లక్ష్మణ,ఆంజనేయ సమేతంగా అయోధ్యకు తిరిగి వెళతాడు. అనంతరం రాముడు పట్టాభిషిక్తుడవుతాడు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఆనందంతో పండుగ జరుపుకున్నారు. గదిని ఆవరించిన అంధకారం దీపం వెలిగించగానే మాయమైనట్లు అనేక జన్మలలో చేసిన పాపాలు భగవంతుని కరుణాకటాక్షాలతో దూరం అవ్వడమే దీపావళ అని పెద్దల ఉవాచ. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాస ప్రారంభంలో దేవీ నవరాత్రులు, నరక చతుర్దశి, దీపావళి పండుగలు రావడం విశేషం. త్రయోదశి రోజు రాత్రి అపమృత్యు నివారణ కోసం దీపాలు వెలిగించి ఇంటిముందు ఉంచాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## నేడు హారతులు.. లక్ష్మీ పూజలు

**నోములు, వ్రతాలకు నేడే ముఖ్యం**

చతుర్దశి నాడు వేకువజామునే తైలాభ్యంగన స్నానం చేసే సంప్రదాయం అనాదిగా వస్తున్నది. అంతేకాదు, నువ్వుల నూనెలో లక్ష్మీ కళలు ఆవహించి ఉంటాయి. చతుర్దశి తెల్లవారు జామున నువ్వులతో తలంటుకొని తలస్నానం చేస్తే లక్ష్మీప్రదం. నరక దుర్గతి నుంచి విముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ప్రదోషకాలంలో దీపారాధన చేయాలి. ఈ దీపాలు లక్ష్మీకటాక్షం కలిగించడంతోపాటు పితృదేవతలకు నరకబాధను విముక్తిచేస్తాయని నమ్మకం.దీపావళి నాడు హారతులు ప్రధానమైన వేడుక. పుట్టింటికి వచ్చిన ఆడకూతుళ్లు ఇంట్లో ఉన్న మగవాళ్లందరికీ హారతులు ఇస్తారు. సంప్రదాయబద్ధంగా కొనసాగే ఈ పక్రియ గురువారం సూర్యోదయానికి ముందుచేసుకోవాలని సిద్దాంతులు సెలవిస్తున్నారు. సూర్యోదయానికి ముందు కుదరని పక్షంలో, వర్జ్యం వెళ్లిపోయిన తర్వాత ఇవ్వొచ్చు. ఏటా అమావాస్య నాడు వచ్చే ఈ పండుగ ఈసారి ఒకేరోజు జరుపుకోనున్నారు. అమావాస్య తిథి గురువారం పరివ్యాప్తమై ఉన్నందున గురువారం ఉదయం హారతులు, సాయంతరం లక్ష్మీపూజలుఉ చేసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో హారతులు, లక్ష్మీపూజలు ఒకేరోజు చేసుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఆశ్వీయుజ బహుళ చతుర్దశి, అమావాస్య తిథులు కలిసి వచ్చాయి. రాత్రంతా అమావాస్య తిథి పరివ్యాప్తమై ఉండటంతో దీపావళి గురువారమే చేసుకోవాలి. నోముల విషయంలోనూ పండితులు పలు సూచనలు చేస్తున్నారు. లక్ష్మీపూజలకు ఎలాగైతే సాయంత్రం అమావాస్య ఉండాలన్న నియమం ఉన్నదో.. నోములు నిర్వహించాలంటే సూర్యోదయానికి అమావాస్య తిథి ఉండాలని చెప్తున్నారు. దీపావళి పండుగ విశేషాలలో ముఖ్యమైంది లక్ష్మీపూజలు. వ్యాపారస్తులంతా దీపావళి సాయంత్రం లక్ష్మీదేవికి పూజలు చేసి, కొత్త ఖాతా పుస్తకాలు ప్రారంభిస్తారు. ఒక రకంగా చెప్పాలంటే లక్ష్మీపూజలతోనే కొత్త ఆర్థిక సంవత్సరాన్ని మొదలుపెడతారు. రాత్రిపూట అమావాస్య తిథి ఉన్నప్పుడే లక్ష్మీ పూజలు చేసుకోవాలని పండితులు చెప్తున్నారు. గురువారం సాయంత్రం లక్ష్మీపూజలు చేసుకోవాలని సూచిస్తున్నారు. దీపావళికి కొత్త అల్లుడిని ఇంటికి పిలిచి కొత్తబట్టలు, కానుకలు సమర్పించే సంప్రదాయం తెలుగువారికి ఉంది.



## బౌద్ధ మతంలో విభిన్నంగా దీపావళి

దీపావళికి ఒక్కోచోట ఒక్కో విధమైన కథ ప్రచారంలో ఉంది. అలాగే బౌద్ధంలోనూ ఓ కత ప్రచారంలో ఉంది. ప్రతి ఆషాఢ మాసంలో బౌద్ధ భిక్షువులకు వర్షావాసం ప్రారంభ మవుతుంది. ఆ కాలంలో మూడు నెలల పాటు భిక్షువులు ప్రజల వద్దకు భిక్ష కోసం వెళ్ళరు. అడవుల్లో, గుహల్లో ఉండి... దొరికింది తింటూ, ధ్యానంలో, విద్యలో ప్రత్యేక స్వయం శిక్షణ సాగిస్తారు. ఇలా వర్షావాసం పూర్తి చేసి, ఆశ్వయుజ మాసంలో తిరిగి గ్రామాలకు బయలుదేరుతారు. గ్రామాలకు వచ్చే భిక్షువులకు దారి పొడవునా దీపాలతో ప్రజలు స్వాగతం పలుకుతారు. అదే దీపావళిగా, బౌద్ధుల ధర్మ దీపావళిగా ప్రసిద్ధం చెందింది. బౌద్ధులు మరణాన్ని నిర్వాణం అంటారు. నిర్వాణం అంటే దీపం ఆరిపోవడం. ప్రమిదలోని నూనె, వత్తీ పూర్తిగా మండిన తరువాత ఇక దీపం వెలుగదు. అదే నూనె, అదే వత్తి ఇక ఉండవు. అంటే... అదే దీపాన్ని ఇక ఎప్పటికీ వెలిగించలేం. మనిషి నిర్వాణం తరువాత కూడా అంతే! ఇలా అనిత్యత్వాన్నీ, అనాత్మవాదాన్నీ దీపంతో పోల్చి చెబుతుంది బౌద్ధం. మరణించిన వ్యక్తి తల దగ్గర దీపం ఉంచే సంప్రదాయం బౌద్ధ భిక్షువుల నిర్వాణం నుంచి పుట్టినదే! స్తూపాల మీద దీపాలు ఉంచే ఆచారం కూడా దాన్నుంచి వచ్చిందే! అందుకే మరణాన్ని దీపం ఆరడంతో పోలుస్తాం. మనుషులు చీకటి నుంచి వెలుగులోకి, వెలుగు నుంచి వెలుగులోకి నడవాలని అంటుంది బౌద్ధం. చీకటి నుంచి వెలుగులోకి నడవడం అంటే అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు పయనించడం అని అర్థం. వెలుగు నుంచి వెలుగులోకి' అంటే 'విజ్ఞానం నుంచి శీలం వైపు పయనించడం' అని అర్థం. ఇలా మనిషికి శీలం, విజ్ఞానం ఈ రెండూ కలిసి ఉంటేనే పరిపూర్ణత. వేల ఏళ్ల క్రితమే బౌద్ధంలో దీప పూజ మొదలయింది. బౌద్ధ స్తూపాల దగ్గర, బౌద్ధ ఆరామాల్లో వందలాది దీపాలు వెలిగించేవారు. బౌద్ధ ధర్మోపన్యాసాలు, దాన కార్యక్రమాలు జరిగే ప్రదేశాలను దీపాలతో నింపేవారు. తమ గ్రామానికి బుద్ధుడు భిక్షువులతో కలిసి వచ్చిన సందర్భాల్లో ఇంటింటా దీపాలను వెలిగించి, ఆహ్వానం పలికే సంప్రదాయం బలీయంగా సాగింది. ఇల్లు వదలి వచ్చిన సిద్దార్థుడు ఆరేళ్ళు కృషి చేసి, చివరకు జ్ఞానోదయం పొంది బుద్ధుడయ్యాడు. సారనాథ్‌లో మొదటి వర్షావాసం ముగించి రాజగృహకు వచ్చాడు. ఆ సమయంలో... బుద్ధుడైన తన బిడ్డను కపిలవస్తు నగరానికి తీసుకురావాలని మంత్రుల్ని ఆయన తండ్రి శుద్ధోధనుడు ఆదేశిస్తాడు. చివరకు సిద్దార్థుడి బాల్య మిత్రుడైన కాలు ఉదాయిని పంపుతాడు. కాలు ఉదాయి బుద్ధుణ్ణి వెంటబెట్టుకొని కపిలవస్తుకు వస్తాడు. ఆ సందర్భంలో బుద్ధునికి శుద్ధోదనుడు దారిపొడవునా దీపాలు వెలిగించి స్వాగతం పలికాడు. ఆ రోజు రాజ్యమంతటా దీపాలు వెలిగించారు. అలా బుద్ధుడి కపిలవస్తు నగర పునరాగమనానికి సంకేతంగా దీపాలవెల్లి బౌద్ధ సంప్రదాయంగా నిలిచిపోయిందని అంటారు.

# విద్యుత్ దీపాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండటంతో ప్రజల ఇక్కట్లు

## క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందించిన అధికారులు

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : రాత్రుళ్లు విద్యుత్ దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని క్రైమ్ మిర్రర్ దినపత్రికలో వచ్చిన వార్త కథనానికి అధికారులు స్పందించారు. విద్యుత్ దీపాలు వెలుగకపోవడంతో అధికారులు వాటిని పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డు దారిలో వీధి దీపాలు గత పదిహేను రోజుల నుంచి వెలగక అంధకారం కొనసాగిన నేపథ్యంలో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్, క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి ఆధ్వర్యంలో అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన అధికారులు వీధిదీపాల మరమ్మతులు చేసి, రహదారిని మరింత సురక్షితంగా తీర్చిదిద్దారు. దీంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.


వెలగని వీధిదీపాలు...
పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు...

గండిపేట్(క్రైం మిర్రర్): రోడ్లన్ని అంధకారంలో ఉంటే ప్రయాణించడం ఎలా... పాదాచారులు, ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నా అధికారులకు పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు ఆగ్రహానికి గురవుతున్నారు. గత అనేక రోజులుగా ప్రధాన రహదారులపై వెలగని వీధి దీపాల కారణంగా ప్రజలు నానా అవస్తలు పడుతున్నారు. లైట్లు లేక ప్రయాణించే సమయంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఆసుపత్రుల్లో చేరే దుస్థితిని ఏర్పడుతుందని వాపోతున్నారు. కాటేదాన్ ఓల్డ్ కర్నూల్ రోడ్డులో ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో అంధకారం పెరగడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, నరేష్‌యాదవ్‌లు సంబంధిత అధికారులకు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. అధికారులు దయచేసి ఈ ప్రమాదకర పరిస్థితిని సీరియస్‌గా తీసుకోని త్వరితగతిన చర్యలు తీసుకోని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

26 Oct 2024 / Page 5
epaper.crimemirror.com





# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): ధన్వంతరి జయంతి సందర్భంగ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ ఎల్బీనగర్ చౌరస్తాలో ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి వైద్యాన్ని పరిచయం చేసింది సస్త్ర చికిత్సలు పరిచయం చేసింది నాయి బ్రాహ్మణులు నాయి బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి అని మనిషి పుట్టుక నుండి చనిపోయేంతవరకు నాయి బ్రాహ్మణుల పాత్ర సమాజానికి మరువలేనిదని, వచ్చేనెల ఆరో తేదీ నుండి ప్రభుత్వం కులగణన చేస్తుంది కాబట్టి గ్రామంలో మండలాల్లో పట్టణాల్లో ఉన్న నాయి బ్రాహ్మణులు వృత్తి చేస్తున్న, ఉద్యోగస్తులు అందరూ కూడా తమ సామాజిక పరిస్థితులను వచ్చిన అధికారులకు చెప్పాలని, లేనిచో చాలా నష్టం జరుగుతుంది కాబట్టి మనం ఎంత జనాభా ఉన్నది ఇప్పటివరకు లెక్కలు లేవు కాబట్టి ఈ లెక్కలు కూడా మనం చెప్పి మనకున్నటువంటి ఆర్థిక స్థితిగతులు ప్రభుత్వానికి తెలుస్తది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా కులగణంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎల్బీనగర్ గౌరవ అధ్యక్షులు ఆమంచి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల వెంకటేష్ ఎల్బీనగర్ అధ్యక్షులు మంకాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అశ్వాల మహేష్, కోశాధికారి మంకాల సురేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, ఉపాధ్యక్షులు గడల మధు, సలహాదారులు డాక్టర్ శ్రీనివాస్‌శ్రీనివాసు, సహాయ కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షులు తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.





# బీఆర్ ఎస్ ప్రజల పక్షపాతి

### బీఆర్ఎస్ పార్టీ స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విద్యుత్ చార్జీల పెంపును విరమించుకునేలా చేసేందుకు బీఆర్ ఎస్ పార్టీ చూపిన తెగువ మరువలేనిదని బీఆర్ఎస్ పార్టీ స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్ అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టాలనే దురాలోచనను పసిగట్టి ప్రజా సంక్షేమం దృష్ట్యా సమయోచితంగా వ్యవహరించి వారి ప్రయత్నాన్ని విఫలమయ్యేలా చేసిన నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీకి మణికొండ ప్రజానీకం స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే.ధనరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అడ్డగోలుగా పన్నులను పెంచాలని. ప్రజలను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తుందని మండిపడ్డారు. బీఆర్ ఎస్ పార్టీ పేద ప్రజల తరపున నిలబడి పోరాడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ, అందే లక్ష్మణ్ రావు, గుట్టమిది నరేందర్, గోరుకంటి విఠల్, సంగం శ్రీకాంత్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, మల్లేష్, సుమన్, కీర్తిలత గౌడ్, దిలీప్, యాలల కిరణ్, భాను చందర్, సయ్యద్ ఆరీఫ్, బోడ్డు శ్రీధర్, ఆర్.సంతోష్ కుమార్, ఎస్.ప్రకాష్, డి.మహేష్, మంజు, రఫిక్, ఆశ్వక్ అలీ, ప్రవీణ్, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ సబ్సిడీ ప్రోసిడింగ్ లు అందజేసిన చౌడాపూర్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేయడంలో ముందు ఉన్నదని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని కిష్టంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా లబ్ధిదారులకు 500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంమోహన్ శర్మ, కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,గ్రామ పంచాయితీ కార్యదర్శి కల్యాణి, కాంగ్రెస్ పార్టీ చౌడుపూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, కాంగ్రెస్ పార్టీ చౌటపూర్ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ నాయక్,కృష్ణాజి,శేఖర్, దశరథం,నర్సింలు, ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పీరంపల్లి గ్రామంలో ఐమ్యాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకాయల.జంగయ్య



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పీరంపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నిధుల ద్వారా ఐమ్యాక్స్ లైట్లు గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని కుల్కచర్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య అన్నారు.ఐ మ్యాక్స్ లైట్లు అడిగిన వెంబడే ఎమ్మెల్యే గారు స్పందించి తన నిధుల ద్వారా గ్రామంలో ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు వెంకటయ్య, శ్రీనివాస్ ఆనందు, చింతకాయ అనంతయ్య, బసయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో సమగ్ర కుటుంబ సర్వేకు సిద్ధం





గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : మణికొండ మున్సిపల్ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వేకు అంతా సిద్ధం చేసిందని కమీషనర్ ప్రదీప్ కుమార్ అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే గురించి ఎన్యుమరేటర్స్ గా నియమించబడిన సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫామ్?ను రిలీజ్ చేసింది. 2024, నవంబర్ 6వ తేదీ నుంచి ఈ సర్వే మొదలు కానుందన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా అధికారులు మొత్తం రెండు పార్టీలుగా వివరాలు సేకరించనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డి ఈ శివ సాయి, ఏ ఈ ఈ సంజయ్, టి పి ఓ సంతోష్ సింగ్, టీఎంఎస్ లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది, ఇతర అధికారులు, ఎస్ హెచ్‌జీ మహిళలు పాల్గొన్నారు.

# షాదీముబారక్, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్




గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. బుధవారం రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయం వద్ద రాజేంద్రనగర్ మండలంలోని 488 షాదీముబారక్,138 కల్యాణ లక్ష్మి మొత్తం 665 చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డ్ కార్పొరేటర్లు, నాయకులు, తహశీల్దార్, సిబ్బంది ఉన్నారు.



# ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు ఘనసన్మానం

మంచిర్యాల ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మంచిర్యాల జిల్లా కేంద్రంలో లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లలపై హత్యాచారం, రక్షణ (పోక్సో ) చట్టం కేసులను వేగవంతమైన విచారణ చేయడానికి ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానానికి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు చేపట్టిన ఏ. రాంబావ్ ను బుధవారం సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆయనకు శాలువా కప్పి, స్వాతంత్ర సమరయోధుడు,నిజమైన దేశభక్తుడైన సుభాష్ చంద్రబోస్ చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండవరపు జగన్, ఎస్ఆర్ఏ అధ్యక్షులు న్యాయవాది డా. రాజలింగు మోతె, సీనియర్ న్యాయవాదులు ఎండి సంధాని, మురళీకృష్ణ,ముల్కల కనకయ్య, జూనియర్ న్యాయవాదులు మోతె రవికుమార్, శ్రీలత, ఎస్ ఆర్ ఏ సభ్యులు ఆడెపు సురేందర్, డి. వెంకట్, హనుమండ్ల రమేష్, వేల్పుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ

## చేసిన ఇప్పాయిపల్లి మాజీ ఎంపీటీసీ సంధ్య ఆనంద్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇప్పాయిపల్లి మాజీ ఎంపిటిసి సంధ్య ఆనంద్ బుధవారం బూట్లు సాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సంధ్య ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పుడూ కూడా సహాయం చేయడానికి వెనకాడబోమని పాఠశాల విద్య అభివృద్ధిలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. విద్యా విషయంలో గ్రామంలోని ప్రతి ఒక్కరికి సహాయం అందించే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. సమాజంలో మంచి గుర్తింపు పొందాలంటే విద్య ఒకటే మార్గమని విద్యార్థులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణగా ఉంటూ ఉపాధ్యాయులు బోధించిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా జ్ఞాపకం ఉంచుకొని ఉన్నత చదువులు అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి మన పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకో రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాండు రంగయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఏం కంటి. సుధా రాములు, ఉపాధ్యాయులు సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద్, ఇప్పాయిపల్లి గ్రామ



పెద్దలు గుండుమల్ల ఆనంద్, మందుల. శంకర్, నీల రాఘవేందర్, పసుల. మల్లయ్య, రాములు, వాడెల. బాలచంద్రయ్య, వెన్నచటి. ఆంజనేయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## మహాపాదయాత్రగా శబరిమలైకు వెళ్తున్న అయ్యప్ప స్వామి మాలదారులు

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ హైదర్ గూడ నుంచి అజిత్ నగర్ నుంచి దాదాపుగా 150 మంది అయ్యప్ప మాల ధ్వని పాదయాత్రగా బయలుదేరారు. అందులో భాగంగా బుధవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బార్డర్లను దాటుకుని కర్ణాటక రాష్ట్రంలోకి అయ్యప్ప స్వామి దర్శనం కోసం పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఇప్పటికీ రెండు రాష్ట్రాలు దాటుకొని అయ్యప్ప స్వామి నామ స్మరణతో ప్రశాంతంగా అయ్యప్ప ఆటపాటలతో భజనలతో కర్ణాటక రాష్ట్రంలో నుంచి బయలుదేరనున్నారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అయ్యప్ప స్వామిని కోరుకుంటున్నామని జగన్ స్వామి తెలిపారు.

## సర్వే శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన బీజేఎంసీ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్





గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడం జరుగుతుందని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. సర్వేను పురస్కరించుకొని కార్పొరేషన్ పరిధిలోని ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని లార్డ్స్ కాలేజ్, షాదాన్ కాలేజీ, ఎస్ఎంపీ మోడల్ స్కూళ్లల్లో నిర్వహించారు. ఈ మేరకు శిక్షణ కేంద్రాలను మేయర్ పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. సర్వే నేపథ్యంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బీ. శరత్ చంద్ర, మేనేజర్ మంజులత, డివై ఈ ఈ యాదయ్య, ఏఇ రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: తాసిల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్ (క్రైమ్ మిర్రర్) : నవంబర్ 6వ తేదీ నుండి జరగబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వే సూపర్వైజర్లకు ఎన్యూరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు మరియు అభివృద్ధి పథకాలకు సర్వే ఉపయోగపడుతుందని సర్వేకు వచ్చే సిబ్బందికి కుటుంబ వివరాలు తెలియజేసి సహకరించగలరని కోరారు. కుటుంబంలోని అందరి ఆధార్ కార్డులు ఆహార భద్రత కార్డు ధరణి పాస్ పుస్తకములు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈనాటి కార్యక్రమంలోఎంపీడీవో సునీత, ఏవో మురళి, ఎంపివో శశికళ ఆర్పిలు ఉప్పు నాగయ్య శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన ఏఐటీయూసీ 105 ఆవిర్భావ వేడుకలు




గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి చౌరస్తాలో ఏఐటియుసి 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైలార్ దేవ్ పల్లి చౌరస్తాలో ఏఐటియుసి జెండాను వనంపల్లి జైపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న ఏఐటియుసి ఆవిర్భావం జరిగిందని, ఆనాడు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాటం నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని వ్యాఖ్యానించారు. బ్రిటిష్ కాలంలోనే కార్మికులకు పీఎఫ్, గ్రాట్యుటి చట్టాలను తీసుకువచ్చిందని నాటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గత పాలనలో కార్మికులు పోరాడి సాగించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లుగా మార్చడం కార్మికుల హక్కులను కాలరాయడమేనని అన్నారు. ఇప్పటికైనా కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్, ఉపాధ్యక్షులు ఎస్.రాజు, శ్రీను, మహేందర్, మురళి, సంతోష, శంకరమ్మ, శ్యామలమ్మ, లక్ష్మి, మంగమ్మ, ఉషారాణి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ట్రై మోటర్ సైకిల్ వాహనాలు ఇవ్వాలి...!!

### సీడీపీఓకు వినతి పత్రం అందించిన దివ్యాంగులు....!!

### తమ సమస్య పరిష్కరించాలి....!!

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్...!!

క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: దివ్యాంగులకు రవాణా సౌకర్యార్థం వాహనాలు, నడవడానికి సహాయంగా కర్రలు ఇచ్చి ఆదుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలానికి వెళ్లడం జరిగింది. అక్కడ ఉన్న కార్యాలయ సిబ్బంది సిడిపిఓకు తమ సమస్యలు పరిష్కరించాలని, పరికరాలు ఇవ్వాలని కోరుతూ దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తాను మా సంఘం కమిటీలు వేయడానికి ఆయా మండలాకు వెళ్లిన సమయంలో అక్కడ ఉన్న దివ్యాంగులు తమ దృష్టికి పలు సమస్యలు తీసుకురావడం జరిగిందని అన్నారు. అర్హులైన వారందరికీ మోటర్ తో ఏర్పాటు చేసిన ట్రై సైకిల్, త్రీ వీలర్ మోటర్ వెహికల్స్, చార్జింగ్ ట్రై సైకిల్స్, పంపిణీ చేస్తే వారి రాకపోకలకు అనుకూలంగా ఉంటుందని అదేవిధంగా కర్రలు అందజేస్తే నడవడానికి సహాయంగా



ఉంటుందని అన్నారు. కావున వీటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు అర్హులైన దివ్యాంగులకు అందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా తెలంగాణ తెదేపా

### పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంది

### చేవెళ్ల పార్లమెంట్ స్థాయి సభ్యత్వ సన్నాహక సమావేశంలో వెంకటేష్ గౌడ్ వెల్లడి

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ(తెదేపా)ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్, శేర్లింగంపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాట వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం మొయినాబాద్ మండల కేంద్రంలో తెదేపా మొయినాబాద్ మండలాధ్యక్షుడు ఎల్గని యాదయ్య గౌడ్ నేతృత్వంలో నియోజకవర్గం స్థాయి సభ్యత్వ సన్నాహక సమావేశం ముఖ్య కార్యకర్తలతో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వెంకటేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ..పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమం కోసం తెదేపా తోడుగా ఉంటోందని తెలిపారు. అందుకు ప్రతి కార్యకర్త పార్టీ పూర్వ వైభవానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చక్కగా చేయాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథికి సత్కరించారు. కార్యక్రమంలో గూడెపు రాఘవులు, షాబాద్ మాణిక్యం, తామోదన్ రావు, షాబాద్ ప్రవీణ్ కుమార్, మల్లిఖార్జున యాదవ్, సత్యనారాయణ యాదయ్య గౌడ్, జావేద్, అమీర్, విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజు గౌడ్, ప్రవీణ్ గౌడ్, తదితరులున్నారు.

## హలో మాదిగ ! చలో తుక్కుగూడ

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):అభినవ అంబేత్కర్ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తుక్కుగూడ గడ్డమీద నవంబర్ 6న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల దర్మయుద్ధ మహాసభకు ఎమ్మార్పిఎస్, ఎంఎస్ఎఫ్, వీహెచ్ పీఎస్, 59ఉపకులాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మార్పిఎస్ మొయినాబాద్ మండలాధ్యక్షుడు కొండిగారి మహేందర్ మాదిగ కోరారు. రాజ్యాంగ బద్ధ హక్కుల సాధన కోసం జరిగే ఏబీసీడీ వర్గీకరణ అమలుకై అందరం కలిసికట్టుగా పాల్గొని తుక్కుగూడలో శ్రీ కళాశ్రీ పంక్షన్ హల్ లో నవంబర్ 6న ఉదయం 10గంటల 30నిమిషాలకు జరుగబోయే ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని మహేందర్ విజ్ఞప్తి చేశారు.


## దీపావళి సంబరాల్లో జాగ్రత్తలు పాటించాలి

### హర్షగూడలో సుతిలి బాంబు పేలి బాలునికి గాయాలు

### ఎడమచేతి బ్రోటన వ్రేలు, ఉంగరపు వ్రేలుకు తీవ్ర గాయాలు

### హాస్పిటల్లో చికిత్స పొందుతున్న హరియా నాయక్

మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ హర్షగూడ లో కేతావత్ హరియా నాయక్ సుతిలి బాంబు, టాపాకాయలు కాలుస్తుండగా ప్రమాదావశత్తు చేయి బొటన వ్రేలు, ఉంగరపు వ్రేలును పోగొట్టుకున్నాడు. దీపావళి పండగ సందర్బంగా బానసంచాలు, సుతిలి బాంబులను కాల్చేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని హరియా నాయక్ తల్లిదండ్రులు కోరుతున్నారు ముక్యంగా పిల్లలు కాల్చేటప్పుడు వారి పక్కన ఉండి, జాగ్రత్త గా కాల్చనివ్వాలని సూచించారు.






## మహిళలకు ఏటా మూడు ఫ్రీ సిలిండర్లు

### ఆయిల్ కంపెనీలకు చెక్కు అందచేసిన చంద్రబాబు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు ఆయిల్ కంపెనీలకు చెక్కును అందచేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల




ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో మొదటి ఉచిత సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లను పెట్రోలియం సంస్థలకు ప్రభుత్వం అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుంది. మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్దిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్దిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది.

# నేటి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలు

## గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకెళ్లాలి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. ఇప్పటికీ కొందరికీ ఫ్రీ గ్యాస్ ఎలా తీసుకోవాలనే సందేహం కలుగుతుంది. ఏయే పత్రాలు ఇవ్వాలి..? అని అడుగుతున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ధరఖాస్తు దారుని వద్ద ఎల్పీజీ కనెక్షన్, ఆధార్ కార్డ్, తెల్ల రేషన్ కార్డు ఉండాలి. ఎప్పటిలాగే మొబైల్ నంబర్ ద్వారా గ్యాస్ బుకింగ్ చేయాల్సి ఉంటుంది. గ్యాస్ బుక్ చేసిన తర్వాత 24 గంటల్లో గ్రామాల్లో.. రెండు రోజుల్లో సిలిండర్ డెలివరీ అవుతుంది. ఒకవేళ సిలిండర్ డెలివరీ సమయంలో గ్యాస్ డెలివరీ ఏజెంట్ డబ్బులు తీసుకుంటే రెండురోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో రూ.851 జమ అవుతుంది. గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొని డీలర్ వద్దకెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవాలి. ఈ కేవైసీ చేసిన తర్వాత రెండు, మూడు రోజుల్లో అప్ డేట్ అవుతుంది. ఆ లోపు సిలిండర్ వస్తే డబ్బులు చెల్లించాలి. కేవైసీ పూర్తయిన తర్వాత.. సిలిండర్‌కు లబ్ధిదారుడు ఇచ్చిన నగదు వారి ఖాతాలో జమ అవుతుంది. ఫ్రీ గ్యాస్ సిలిండర్‌కు సంబంధించి సమస్య ఉంటే 1967 నంబర్‌కు కాల్ చేయాలని అధికారులు సూచించారు. ఫస్ట్ సిలిండర్ మార్చి 31వ తేదీ లోపు బుక్ చేసుకోవాలి. రెండో సిలిండర్ జూలై 31వ తేదీ లోపు బుక్ చేయాలి.. చివరి సిలిండర్ నవంబర్ 30వ తేదీలోపు బుక్ చేయాల్సి ఉంటుంది.



## ఢిల్లీలో ఏపీ భవన్ నిర్మాణానికి ప్రణాళికలు

### టెండర్లను పిలిచిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఢిల్లీలో ఏపీ నూతన భవన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. 'రీ డెవలప్మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భవన్' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డిజైన్లకు టెండర్లు పిలిచింది. రాష్ట్ర విభజన తర్వాత ఢిల్లీలో ఏపీ భవన్ విభజన జరిగింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు రెండు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజన ఖరారు చేశారు. రెండు రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్ర హోం శాఖ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న భవనాలను కలిపి రెండు రాష్ట్రాలు వినియోగించుకుంటున్నాయి. కొత్త భవన్ నిర్మాణం చేపట్టాల్సి రావడంతో ఏపీ ప్రభుత్వం డిజైన్ల ప్రక్రియ మొదలు పెట్టింది. ప్రస్తుతం గోదావరి, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడి హౌస్.. మూడు చోట్ల నిర్మాణానికి డిజైన్లు ఆహ్వానించింది. మూడు ప్రదేశాల్లో కలిపి మొత్తం 11.53 ఎకరాల్లో ఏపీ భవన్ నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ డిజైన్లు కోరింది. బుధవారం సాయంత్రం లోపు ఆసక్తి ఉన్న గుత్తేదారులు తమ 'ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్' ను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది.

## ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని లోకేశ్ విజ్ఞప్తి

### ఏపీలో ఉన్న వనరుల గురించి విశ్లేషణ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అమెరికాలో పర్యటిస్తున్న ఏపీ మంత్రి నారా లోకేష్ లాస్ వెగాస్‌లో నిర్వహిస్తున్న ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్నారు. వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని వారికి రిక్వస్ట్ చేశారు. ఏపీలో ఉన్న మానవ వనరులు, భూమి లభ్యత, వాతావరణ పరిస్థితులు వారికి వివరించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరక్టర్ రేచల్ స్కాఫ్‌ను కలిసి ఏపీలో పెట్టుబడుల అవకాశాలు పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు లోకేష్. "క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లక్ష్యాల సాధనకు నాయకత్వం ఉపకరిస్తుంది. స్మార్ట్ గవర్నెన్స్ కోసం ఎపి ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల అమలులో క్లౌడ్ సేవలు కీలక పాత్ర వహించే అవకాశాలున్నాయి. ఏఐ మిషన్ లెర్నింగ్‌లో మీరు చూపిస్తున్న శ్రద్ధ, నిబద్ధత ఏపీని ఎఐ ఇన్నొవేషన్ కేంద్రంగా మార్చాలన్న మా ఆశయానికి ఊతమిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ సిస్టమ్, డిజిటల్ గవర్నెన్స్ మెరుగుదల, ఈ-గవర్నెన్స్ కార్యకమాలకు సహకారం అందించాలి"అని కోరారు. పెప్సికో మాజీ ఛైర్మన్ సిఇఓ ఇంద్రానూయితో భేటీ అయ్యాను. చంద్రబాబు నేతృత్వంలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలుచేస్తూ వేగవంతమైన అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని వివరించారు. టెక్నాలజీ, తయారీరంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి



ఏపీ ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాత్మక కృషిలో పెప్సికో భాగస్వాములు అవ్వాలని కోరారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో ఏపీ ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షిహ్?తో భేటీ అయ్యారు. టెక్ స్టార్టప్?లకు ఏఐ టూల్స్, మెంటార్ షిప్ అందించాలని.. ఏఐ ఆధారిత పరిశ్రమల కోసం యువతకు శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యాసంస్థలతో సేల్స్ ఫోర్స్ సంస్థ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. రెవేచర్ సిఇఓ అశ్విన్ భరత్‌తో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్ టాలెంట్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పడానికి రెవేచర్ భాగస్వామ్యం వహించాలని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య కార్యక్రమాలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇతర డిమాండ్ ఉన్న ఐటి నైపుణ్యాల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.

## మహారాష్ట్రలో మూడు స్థానాలకు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్

### 10,000 మందితో భారీ ర్యాలీ

**ముంబాయి, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్రలో మూడు స్థానాలకు సీపీఐ (ఎం) అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇండియా బ్లాక్ (ఎంవీఏ)లో భాగంగా దహను, కల్యాన్, షోలాపూర్ సిటీ సెంట్రల్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు పోటీలో నిలిచారు. దహను (ఎస్టీ) నియోజకవర్గంలో ఇండియా బ్లాక్ పార్టీల నేతృత్వంలో 10,000 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ నికోల్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే, నేతలు కిసాన్ గుజార్, మరియం ధావలే, కిరణ్ గహలా, రడ్కా కలంగ్డా, లక్ష్మణ్ డోంబ్రే, లహానీ దౌదా, సునీతా షింగ్డా, ఎన్‌సీపీ నేతలు మిహిర్ షా, వరుణ్ పరేఖ్, తన్మరు బారి, కాశీనాథ్ చౌదరి, కాంగ్రెస్ నేతలు సంతోష్ మోరే, హఫీజు ఖాన్, సుధాకర్ రౌత్, శివసేన నేతలు అజరు ఠాకూర్, సంజరు కాంబ్లే, సంజరు పాటిల్, ఉజ్వల దామ్లే, కష్టకారి సంఘటన నేతలు బ్రియాన్ లోబో, మధు ధోడి, భారత్ జోడో అభియాన్ నాయకులు రాజు భిసే, రమాకాంత్ పాటిల్ పాల్గొన్నారు.కల్యాన్ (ఎస్టీ) నుంచి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జేపీ గవిట్ నామినేషన్ దాఖలు చేశారు. నాసిక్ జిల్లాలోని కల్వాన్‌లో సుర్గానా తహసీల్‌ల నుంచి వేలాది మంది ప్రజలు, గిరిజన, గిరిజనేతర రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే, ఎన్‌సీపీ లోక్‌సభ ఎంపీ భాస్కర్ భాగారే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శిరీష్ కొత్వాల్, శివసేన రూరల్ జిల్లా అధ్యక్షుడు జయంత్ దిండే, ఎన్‌సీపీ నేత రవీంద్ర దేవ్రే, కాంగ్రెస్ నేత శైలేష్ పవార్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సునీల్ మలుసరే, రాష్ట్ర కమిటీ సభ్యులు సుభాష్ చౌదరి, భికా రాథోడ్, ఇర్ఫాన్ షేక్, ఇంద్రజిత్ గావిత్, ఇంకా సావ్లిరామ్ పవార్, నీలేష్ షిండే పాల్గొన్నారు.షోలాపూర్ కలెక్టరేట్‌కు పార్టీ మాజీ ఎమ్మెల్యే

## మీడియా రంగంలో అడ్డు అదుపులేకుండా విలీనాలు చేష్టలుడిగి చూస్తున్న సీసీఐ..విస్తరిస్తున్న రిలయన్స్



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఇటీవలి కాలంలో మీడియా రంగంలో విలీనాలు, భాగస్వామ్య ఒప్పందాలు పెద్ద ఎత్తున జరిగిపోతు న్నాయి. దేశంలో పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు, పోటీపై ప్రభావం చూపే కార్యకలాపాలను నియంత్రించేందుకు 2003 లో ఏర్పడిన కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) చేష్టలుడిగి చూస్తూండి పోవడంతో విలీనాలు, ఒప్పందాలు అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నాయి. ఉదాహరణకు రిలయన్స్ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)నే తీసుకుందాం. అది ఓ పారిశ్రామిక గ్రూపు. కానీ ఇప్పుడు మీడియా రంగంలో విస్తరిస్తోంది. ఇందుకు దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలే కారణం. మీడియా రంగంలో ఆర్ఐఎల్ విస్తరణ సీసీఐ బలహీనతకు అద్దం పడుతోంది. ఇటీవల ఆర్ఐఎల్, అతి పెద్ద అంతర్జాతీయ మీడియా సంస్థ డిస్నీకి చెందిన భారతీయ విభాగం చేతులు కలిపాయి. దేశంలోని వివిధ మీడియా సంస్థలను కొనుగోలు చేయడం, వాటితో ఉమ్మడి భాగస్వామ్యాన్ని నెలకొల్పుకోవడం లేదా వాటిలో విలీనం కావడం పేరు ఏదైనా ఈ రంగంలో రిలయన్స్ వేళ్లూనుకుపోతోందని చెప్పడానికి ఇవి ఉదాహరణలు. తాజాగా ఆర్ఐఎల్, వయాకామ్ 18, డిస్నీ చేతులు కలిపాయి. నూతన సంస్థలో వీటికి వరుసగా 16 శాతం, 46 శాతం, 36 శాతం వాటాలు ఉన్నాయి. కానీ ఇది రిలయన్స్ నియంత్రణలోనే ఉంటుంది. ఎందుకంటే వయాకామ్ 18లో మెజారిటీ వాటాలు రిలయన్స్‌వే. వాస్తవానికి గత దశాబ్ద కాలంగా మీడియా, కమ్యూనికేషన్ పరిశ్రమలలో ఆర్ఐఎల్ విస్తరిస్తూనే ఉంది. 2012లో టీవీ ప్రసారాలలో ప్రవేశించింది. బహు భాషా వ్యవస్థలను కలిగిన టీవీ-18, ఈటీవీని చేజిక్కించుకుంది. టీవీ వినోద విభాగంలో ముఖ్య భూమిక పోషిస్తున్న వయాకామ్ 18 యాజమాన్యం కూడా రిలయన్స్ చేతికే వచ్చింది. అయినప్పటికీ వార్త, వినోద విభాగాలలో ప్రత్యర్థి నెట్‌వర్క్‌ల ప్రాభవం ఏ మాత్రం మసకబారలేదు. అయితే ఇటీవలి ఒప్పందంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2023లో దేశంలో మొదటి పది స్థానాలలో నిలిచిన ప్రసార సంస్థలలో వయాకామ్ 18, డిస్నీ 40 కూడా ఉన్నాయి. మొత్తం ప్రేక్షకులలో ఈ రెండింటి వాటా కలిపి 40 శాతం దాటింది.

## చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** తెలుగు ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, తెలుగింటి మహిళలకు గ్యాస్ పథకంతో దీపావళి వెలుగులు నింపామని అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా నిర్వహించుకొనే వెలుగుల పండుగ దీపావళి. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా.. సూపర్-6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నాం. తెలుగింటి ఆడబిడ్డల కళ్లల్లో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అర్హులైన మహిళలు ఇప్పటికే ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇది ఎంతో సంతోషించదగిన విషయం. వారి నుంచి వస్తున్న స్పందనతో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేలా స్ఫూర్తిని పొందుతున్నాం. ఈ ఆనంద దీపావళి.. రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగులు నింపాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## అనంత ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించాలి

### సిపిఐ నేత రామకృష్ణ డిమాండ్

**అనంతపురం,(క్రైమ్ మిర్రర్):** అనంత ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించాలని, సిపిఐ నేత రామకృష్ణ డిమాండ్ చేశారు. కరువు జిల్లాకు నీరు అందించే హంద్రీనీవాపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అనంతను పట్టించుకోకుండా అశ్రద్ధ చేస్తున్నారని మండిపడ్డారు. అనంతపురంలోని పార్టీ కార్యాలయంలో ప్రాజెక్టుల అంశంపై ఆయన మాట్లాడారు. నవంబర్‌లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులకు ఒక్కొక్కదానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రాష్ట్రానికి ప్రయోజనాలు చేకూర్చే పోలవరం ఎత్తు కుదించడానికి కేంద్రం ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ప్యాకేజీ డబ్బులు ఎగ్గొట్టడానికి కేంద్రం ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. అలాగే పోలవరం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో పోలవరం ప్రాజెక్టు అంశంపై విజయవాడలో సమావేశం కానున్నట్లు చెప్పారు.

## 9 నుంచి యూరప్‌లో శ్రీనివాస కల్యాణోత్సవాలు




**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** టీటీడీ ఆధ్వర్యంలో నవంబరు, డిసెంబరు నెలల్లో యూకే, ఐర్లాండ్, యూరప్?ల్లో ఎనిమిది దేశాల్లోని 13 నగరాల్లో శ్రీనివాస కల్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సూర్య ప్రకాష్ వెలగా, కృష్ణ జవాజీ,లు మంగళవారం టీటీడీ ఈవో శ్యామలరావును తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. టీటీడీ సహకారంతో స్థానిక స్వచ్ఛంద, సాంస్కృతిక సంస్థలతో కలిసి నవంబరు 9 నుంచి డిసెంబరు 21 వరకు ఏపీ ఎన్ఆర్‌టీ శ్రీనివాస కల్యాణం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఈవోకు తెలిపారు. ఈ తిరు కల్యాణ కార్యక్రమాల్లో టీటీడీ వేదపండితులు వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించనున్నారు. నవంబరు9న బెల్ఫాస్ట(ఐర్లాండ్), 10న డబ్లిన్(ఐర్లాండ్), యూకేలో 16న బేసింగ్‌స్టోక్(యూకే), 17న ఐండోహొవెన్(నెదర్లాండ్స్), 23న హాంబర్గ(జర్మనీ), 24న పారిస(ఫ్రాన్స్), 30న వార్సా(పోలాండ్), డిసెంబరు1న స్టాక్‌హోం(స్వీడన్), 7న మిల్టన్‌కీన్స్(యూకే), 8న గ్లౌసెస్టర్(యూకే), 14న ఫ్రాంక్‌ఫర్ట్(జర్మనీ), 15న బెర్లిన్(జర్మనీ), 21న జ్యూరిచ్(స్విట్జర్లాండ్)లో కల్యాణం నిర్వహించనున్నారు.

## ఆ ఏరివేతల వెనుక హోంశాఖ మంత్రి అమిత్ షా

### కెనడా ప్రభుత్వం ఆరోపణ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కెనడాలో ఉన్న సిక్కు వేర్పాటువాదల ఏరివేతకు ప్లాన్ వేసింది భారత హోంశాఖ మంత్రి అమిత్ షా అని కెనడా ప్రభుత్వం ఆరోపించింది. ప్రధాని మోదీకి సన్నిహితుడైన అమిత్ షా సిక్కు వేర్పాటువాదులను టార్గెట్ చేసినట్లు ఆ దేశం పేర్కొన్నది. కెనడా చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం కొట్టిపారేసింది. ఖలిస్తానీల ఏరివేత వెనుక అమిత్ షా పాత్ర లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. సిక్కు వేర్పాటువాదులను షా టార్గెట్ చేసిన విషయాన్ని కెనడా విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ మారిసన్ తొలుత అమెరికాకు చేరవేశారు.



# అభిమన్యు, నితీశ్‌పై ఫోకస్

## నేటి నుంచి భారత్ 'ఎ', ఆసీస్ 'ఎ' పోరు

మకాయ్: ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సన్నాహకంగా భారత్ 'ఎ', ఆస్ట్రేలియా'ఎ' జట్ల మధ్య నాలుగు రోజుల మ్యాచ్‌కు గురువారం తెరలేవనుంది. భారత సీనియర్ తుది జట్టులో చోటు ఆశిస్తున్న యువ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్, నితీశ్‌కుమార్‌రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణపై ప్రధానంగా దృష్టి నెలకొన్నది. ఇప్పటికే జట్టుకు ఎంపికైన ఈ ముగ్గురు.. యువ ఆసీస్‌పై సత్తాచాటాలని చూస్తున్నారు. అయితే ఆసీస్ పరిస్థితులకు వీళ్లు ఎలా రాణిస్తారనేది ఆసక్తికరంగా మారింది. వ్యక్తిగత కారణాలతో కెప్టెన్ రోహిత్ దూరమైతే..అభిమన్యు తుది జట్టులోకి వచ్చే అవకాశముంది. మరోవైపు పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌ను ప్రయోగించేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నది.





# ప్రాక్టీస్..ప్రాక్టీస్

## నెట్స్‌లో చెమటోడ్చిన టీమ్ఇండియా

## రేపటి నుంచి కివీస్‌తో మూడో టెస్టు

## ఉ: 9.30 నుంచి స్పోర్ట్స్-18లో



ముంబై: టీమ్ఇండియా కీలక పోరుకు సిద్ధమైంది. సొంతగడ్డపై అనూహ్యంగా న్యూజిలాండ్‌కు సిరీస్‌కు సమర్పించుకున్న రోహిత్‌సేన..ఆఖరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు దక్కించుకోవాలని చూస్తున్నది. ఇందుకోసం గురువారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో తీవ్రంగా చెమటోడ్చారు. అంచనాలు, వ్యూహాలు బెడిసికొట్టిన వేళ తొలి రెండు టెస్టుల్లో ఓటమివైపు నిలిచిన టీమ్ఇండియా..వాంఖడేలో కివీస్‌కు చెక్ పెట్టాలని చూస్తున్నది. గత రెండు మ్యాచ్‌ల్లో స్పిన్‌తో ఇబ్బందులు ఎదుర్కొన్న బ్యాటర్లపై కోచింగ్ బృందం ప్రధానంగా దృష్టి సారించింది. అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్..నెట్స్‌లో బ్యాటర్ల ఆటతీరును నిశితంగా పరిశీలించాడు.మూడో టెస్టుకు ఆతిథ్యమిస్తున్న వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలించనున్న నేపథ్యంలో కివీస్ కూడా తమ వ్యూహాలకు పదును పెట్టింది. సాంట్నర్..మరోమారు విజృంభిస్తే కివీస్ క్లీన్‌స్వీప్ లక్ష్యం నెరవేరినట్లే.





# రెండో టెస్టుపై సఫారీల పట్టు

## తొలి ఇన్నింగ్స్ 575/6 డిక్లేర్డ్

ఛటోగ్రామ్: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా పట్టు బిగిస్తోంది. 307/2 ఓవర్ నైట్ స్కోరు వద్ద రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన సౌతాఫ్రికా.. అదే జోరును కొనసాగిస్తూ తొలి ఇన్నింగ్స్‌ను 575/6 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ టోనీ డి జోర్జి (177) భారీ స్కోరు చేయగా మిడిలార్డర్‌లో మల్డర్ (105 నాటౌట్), సెనురన్ ముత్తుస్వామి (68 నాటౌట్) రాణించారు. బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లాం (5/198) ఐదు వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్ చేస్తున్న బంగ్లాదేశ్.. 9 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 38 పరుగులు చేసింది.

# తమిళ్ తలైవాస్ అదుర్స్

## 44-25తో గుజరాత్‌పై ఘన విజయం



హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)లో తమిళ్ తలైవాస్ దుమ్మురేపింది. బుధవారం గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో తలైవాస్ 44-25తో గుజరాత్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. ఈ సీజన్‌లో మూడో గెలుపుతో తలైవాస్..పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. తలైవాస్ తరఫున స్టార్ రైడర్ నరేందర్ 15 పాయింట్లతో అదరగొట్టగా, సచిన్(5 పాయింట్లు), నితేశ్‌కుమార్(4), ఆమీర్(4) ఆకట్టుకున్నారు. మరోవైపు గుజరాత్ జట్టులో గుమన్‌సింగ్(7), రాకేశ్(3) రాణించారు. ఆది నుంచే తమదైన దూకుడు కనబరిచిన తలైవాస్..గుజరాత్‌పై ఆధిపత్యం ప్రదర్శించింది. మరో మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్ 30-28తో యూపీ యోధాస్‌పై గెలిచింది.

# ఆర్‌సీబీ సారథిగా కోహ్లీ?

## తుది నిర్ణయం విరాట్‌దే

## శ్రేయస్‌ను వదిలేయనున్న కేకేఆర్

## ఫ్రాంచైజీ కోసం గిల్ త్యాగం

## ఆసక్తికరంగా ఐపీఎల్ రిటెన్షన్స్

బెంగళూరు : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఇంతవరకూ ట్రోఫీ గెలవకపోయినా అత్యంత ప్రజాదరణ కలిగిన జట్లలో ఒకటైన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)ను ఆ జట్టు మాజీ సారథి విరాట్ కోహ్లీ మళ్లీ నడిపించనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2013 నుంచి తొమ్మిదేండ్ల పాటు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి 2021లో తప్పుకున్న కోహ్లీ.. మళ్లీ వచ్చే సీజన్‌లో సారథ్య పగ్గాలు చేపట్టనున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఐపీఎల్ రిటెన్షన్స్‌కు గురువారం (అక్టోబర్ 31) సాయంత్రంతో తెరపడనున్న నేపథ్యంలో ఆర్‌సీబీని గత మూడు సీజన్ల పాటు నడిపించిన దక్షిణాఫ్రికా దిగ్గజం ఫాఫ్ డుప్లెసిస్‌ను అతడి వయసు (40 ఏండ్లు) రీత్యా రిటైన్ చేసుకోవడం కష్టమేనని తెలుస్తోంది. మ్యాక్స్‌వెల్ వంటి హిట్టర్‌పైనా బెంగళూరు ఆసక్తి కనబరచడం లేదు. దీంతో మళ్లీ కోహ్లీకే కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పనున్నట్టు బెంగళూరు వర్గాల సమాచారం. ఒకవేళ కేఎల్ రాహుల్ (లక్నో సూపర్ జెయింట్స్), రిషభ్ పంత్ (ఢిల్లీ క్యాపిటల్స్), శ్రేయాస్ అయ్యర్(కోల్‌కతా) వేలంలోకి వస్తే వారిలో ఎవరినో ఒకరిని దక్కించుకుని కెప్టెన్సీ అప్పగించొచ్చన్న పుకార్లూ షికార్లు చేస్తుండగా అనూహ్యంగా కోహ్లీ పేరు తెరపైకి రావడం గమనార్హం. మరి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ప్రతిపాదనకు కోహ్లీ అంగీకరిస్తాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఐదుగురిని సంప్రదించా.. త్వరలోనే కొత్త కోచ్ ఎంపిక: పీసీబీ చీఫ్

దక్షిణాఫ్రికా దిగ్గజం గ్యారీ కిర్‌స్టెన్ కోచ్ పదవి నుంచి తప్పుకోవడంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) చీఫ్ మొహ్సిన్ నక్వీ స్పందించాడు. కిర్‌స్టెన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించాడని.. ఈ క్రమంలోనే అతడితో తమ బంధం ముగిసిందని పేర్కొన్నాడు. త్వరలోనే పాక్ పరిమిత ఓవర్ల జట్టుకు కొత్త కోచ్‌ను నియమిస్తామని తెలిపాడు.

కాగా పాకిస్తాన్ వన్డే, టీ20 జట్లకు హెడ్ కోచ్‌గా ఉన్న గ్యారీ కిర్‌స్టెన్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తన బాధ్యతల నుంచి తక్షణమే తప్పుకుంటున్నట్లు అతడు సోమవారం ప్రకటించాడు. రెండేళ్ల కాంట్రాక్ట్ వ్యవధితో ఈ ఏడాది ఏప్రిల్‌లో కిర్‌స్టెన్‌ను ప్రధాన కోచ్‌గా పీసీబీ నియమించింది. కానీ.. కనీసం ఆరు నెలలు కూడా అతడు కోచ్‌గా పని చేయలేదు. ఆస్ట్రేలియా పర్యటనకు పాక్ వెళ్లనున్న నేపథ్యంలో కిర్‌స్టెన్ తన పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. అయితే, జట్టు ఎంపిక విషయంలో తనకు ఉన్న అధికారాలను తప్పించడం పట్ల కలత చెందిన కిర్‌స్టెన్ రాజీనామా చేసినట్లు సమాచారం. పరిమిత ఓవర్ల జట్లకు కెప్టెన్లను ఎంపిక చేసే విషయంలో తన సూచనలను కనీసం పరిగణనలోకి తీసుకోకపోగా... తాను దేశంలోనే లేని సమయంలో జట్టును ప్రకటించడంపై పీసీబీ అధికారులతో కిర్‌స్టెన్ వాదనకు దిగినట్లు తెలిసింది.కాగా ఇటీవల సొంతగడ్డపై ఇంగ్లండ్ చేతిలో పాకిస్తాన్ తొలి టెస్టులో చిత్తయిన తర్వాత పీసీబీ కొత్త సెలక్షన్ కమిటీని నియమించిన విషయం విదితమే. ఈ విషయంలోనూ జోక్యం చేసుకోవద్దని కిర్‌స్టెన్‌కు పీసీబీ సూచించడం గమనార్హం. ఇక కిర్‌స్టెన్‌తో టెస్టు టీమ్ హెడ్ కోచ్‌గా ఉన్న జాసన్ గిలెస్పీ కూడా ఈ విషయంలో అసంతృప్తితో ఉన్నా... ఇంగ్లండ్‌తో తర్వాతి రెండు టెస్టుల్లో ఘన విజయం సాధించి పాక్ సిరీస్ గెలుచుకోవడంతో ఈ అంశం కాస్త వెనక్కి వెళ్లింది.


GHMC

hmda Growing Global

TS-bPASS

MAKAM GANGADHAR NETHA

President (GHMC)

Telangana Building Planners Association

E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES

ARCHITECTS•ENGINEERS•SURVEYORS

We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును

డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,

నక్ష ప్లానింగ్ చేయబడును,

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing

భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.